ఇంట్లో చోరీ..నగదు, బంగారం మాయం

ఘట్‌కేసర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:
ఇంటితాళం విరగొట్టి బంగారం, వెండి, నగదు ఎత్తుకెళ్లిన సంఘటన ఘట్‌కేసర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకుంది. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లో మస్జీదు వెనకాల ఉంటున్న మహ్మద్ రహీంఅ లీఖాన్ రెండు రోజుల క్రితం ఇంటి తాళం వేసి బంధువుల ఇంటికి వెళ్లాడు. సోమవారం ఇంటికి వచ్చి చూడగా తలుపు తాళం తొలగించి ఉండటంతో లోపలికి వెళ్లి చూడగా బీరువాలో వస్తువులు చిందర వందరగా పడి ఉన్నాయి. గుర్తుతెలియని వ్యక్తులు ఇంట్లోకి చొరపడి బీరువాలోని తులం బంగారం, 35 తులాల వెండి , రూ.35,000లు నగదు, ఎలక్ట్రానిక్ పరికరాలు కనిపించకుండా పోయాయి. బాధితుడు పోలీసులకు సమాచారం ఇవ్వడంతో వారు చేరుకొని పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు. దొంగల కోసం గాలింపు చేపట్టి పరిసరాల్లోని సీసీ టీవీ ఫుటేజ్‌ను పరిశీలించారు. ఈమేరకు కేసు నమోదు చేసుకొని పోలీసులు దర్యాప్తును చేపట్టారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

పోడు భూముల లబ్ధిదారులకు గిరి వికాసం కింద బోర్లు మంజూరు : కలెక్టర్ నారాయణరెడ్డి

ప్రజల నుంచి ఫిర్యాదులు స్వీకరిస్తున్న జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి

వికారాబాద్,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: జిల్లాలోని 436 మంది పోడు భూముల లబ్ధిదారులకు వారి పొలాలలో గిరి వికాసం పథకం కింద బోర్డు బావులు తవ్వించేందుకు ప్రభుత్వం నిర్ణయించినందున తక్షణ చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ సి.నారాయణరెడ్డి అన్నారు. సోమవారం కలెక్టర్ కార్యాలయం లోని సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా, జిల్లా కలెక్టర్ అధికా రులను ఉద్దేశించి మాట్లాడుతూ, వికారాబాద్ జిల్లాలోని 10 మండలాలలోని అర్హులైన 436 మంది రైతులకు పోడు పట్టాలు అందించడం జరిగిందని, అట్టి రైతులకు వారి పొలాలలో గిరి వికాసం పథ కం కింద బోర్లు వేసేందుకు ప్రభుత్వం తలపెట్టిందని అన్నారు. గిరిజన సంక్షేమ శాఖ, విద్యుత్ శాఖ, అటవీ శాఖలతో పాటు రెవె న్యూ శాఖ అధికారులు తక్షణ చర్యలు చేపట్టి అందుకు అవసరమైన ప్రతిపాదనలు తయారు చేయాలన్నారు. త్రీ ఫేస్ విద్యుత్తు కనెక్షన్లు, అటవీ శాఖ అ ుమతులు తదితర అంశాలపై వెంటనే నివేదికలందించాలని కలెక్టర్ సూచించారు. ఆయుష్మాన్ భారత్ పథకం కింద ఆహార భద్రత కార్డులు కలిగి ఉన్న ప్రతి ఒక్కరిని ఆయుష్మాన్ భారత్ ఆరోగ్యశ్రీ డిజిటల్ కార్డులు అందించేందుకు తక్షణ చర్యలు చేపట్టాలని వైద్య అధికారులను ఆదేశించారు. ఆరోగ్యశ్రీ ట్రస్ట్ తరఫున మీసేవ కేంద్రాలలో, సిఎస్‌సి సెంటర్లలో, ఆరోగ్యశ్రీ సిబ్బంది ఎన్రోల్మెంట్ చేయడం జరుగుతుం దన్నారు. గతంలో ఆరోగ్యశ్రీ పథకం కింద 2 లక్షల వరకు ఉచిత వైద్య సేవలు అందించడం జరిగే దని, ఆయుష్మాన్ భారత్ డిజిటల్ కార్డు దారులకు 5 లక్షల రూపాయల వరకు ఉచిత వైద్య సేవలు అందించడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు. అనంతరం ప్రజావాణి కార్యక్రమంలో భాగంగా వచ్చిన ఫిర్యాదు దారుల నుంచి జిల్లా అదనపు కలెక్టర్లు రాహుల్ శర్మ, లింగ్యా నాయక్, అసిస్టెంట్ ట్రైనీ కలెక్టర్ నారాయణ అమిత్ లతో కలిసి దరఖాస్తులను కలెక్టర్ స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, వివిధ సమస్యల పరిష్కారం కోసం వచ్చిన ఫిర్యాదులను వెంటనే పరిష్కరించేందుకు సంబంధిత అధికారులు చర్యలు చేపట్టాలని ఆయన అన్నారు. ప్రజల నుంచి 168 ఫిర్యాదులను స్వీకరించనట్లు కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

వినాయకుడి నిమజ్జనం ఏర్పాట్లను పర్యవేక్షించిన మున్సిపల్ చైర్‌పర్సన్

ధారూర్ సెప్టెంబర్25,ప్రభాతవార్త :
వినాయక నిమజ్జనం ఏర్పాట్లు పకడ్బం దీగా నిర్వహించాలని ఎలాంటి అవాంఛ నీయ సంఘటనలు జరగకుండా జాగ్ర త్తలు తీసుకోవాలని వికారాబాద్ మున్సి పల్ చైర్‌పర్సన్ చిగుళ్లపల్లి మంజుల రమేష్ ,మున్సిపల్ సిబ్బందికి సూచిం చారు.సోమవారం ఎబ్బనూర్ చెరువు దగ్గర వినాయకుడి నిమజ్జనం ఏర్పాట్ల ను చైర్‌పర్సన్ పర్యవేక్షించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ చిగుళ్ల రమేష్ కుమార్,కమిషనర్ జాకీర్ అహ్మద్,డిఈ తబితా,ఏఈ రాయుడు,ఎలక్ట్రికల్ మున్సిపల్ సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

ఏబ్బనూరు చెరువును పరిశీలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ మంజుల

అభివృద్ధికి మారుపేరు బిఆర్ఎస్ ప్రభుత్వం

-అవకాశం ఇస్తే నమ్మకాన్ని నిలుపుకుంటాం : మంత్రి సబితారెడ్డి

కందుకూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:
అభివృద్ధి సంక్షేమంలో తెలంగాణ రాష్ట్రం దేశానికే ఆదర్శంగా నిలు స్తుందని రాష్ట్ర విద్యాశాఖ మాత్యులు పి సబితాఇంద్రారెడ్డి పేర్కొ న్నారు. ఈ ఘనత కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వా నికే దక్కుతుందని సూచించారు. సోమవారం మండల పరిధిలోని ఆయా గ్రామాలలో సుడిగాలి పర్యటన చేస్తు 10 గ్రామాల పరిధిలో రూ 12 కోట్ల రూపాయల వ్యయంతో చేపట్టిన 62 అభివృద్ధి పనుల కు శంకుస్తాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ఈ సందర్భంగా ఆయా గ్రామాలలో ఏర్పాటు చేసిన సభలలో మాట్లాడారు... సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో ప్రజలు ఉంచిన నమ్మకానికి అనుగుణంగా ముఖ్యమంత్రి కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వం పనిచేస్తుందన్నారు. ప్రజల ఇచ్చిన అవకాశాను సద్వినియోగం చేసుకుని తెలంగాణ రాష్ట్రాన్ని దేశానికే ఆదర్శంగా నిలిపారని గుర్తు చేశారు. రాబోయే రోజులలో కందుకూరు మండలానికి మహర్దశ రానున్నదని వచ్చే ఆదివారం 1 వతేదీన మీర్ఖాన్‌పేట పరిధిలో ప్రభుత్వ మెడికల్‌కాలేజీ ఏర్పాటు పనులు చేపట్టనున్నట్లు తెలిపారు. ఇక్కడ 450 పడుకల ఆసుపత్రి ఏర్పాటు జరుగుతుంద న్నారు. ఈ ప్రాంతంపైన ముఖ్యమంత్రి కేసిఆర్‌కు మమకారంతో కూడిన అవగాహన ఉన్నదన్నారు. తుక్కుగూడ వరకు ప్రతిపాదన ఉన్న మెట్రో రైలును కందుకూరు మండలంవరకు ప్రతిపాదించారని దానికి రూ 6,600 కోట్ల ప్రతిపాదనలు చేశారని అయితే ఇటీవల పాలమూరు రంగారెడ్డి ఎత్తిపోతల పథకం ప్రారంభోత్సవానికి ఈ మార్గం గుండా వెలుతు ఈ ప్రాంతాన్ని పరిశీలించికందుకూరు మండలం వరకే పరిమితం చేయకుండా మెట్రో రైలును ముచ్చర్ల, దాసర్లపల్లి చౌరస్తా వరకు పొడగించాలని ప్రకటించడం జరిగిందన్నారు. ఇప్పటి వరకు అనేక ప్రభుత్వాలను చూశారని నేడు కేసిఆర్ నాయకత్వంలోని బిఆర్ఎస్ ప్రభుత్వాన్ని చూస్తున్నారని గతంలో అభివృద్ధికి నోచుకోని గ్రామాలు నేడు పచ్చదనంలో, పరిశుభ్రతతో పాటు ప్రతగతిలో ముందున్నదని సూచించారు. ప్రభుత్వం అమలు చేసున్న పథకాలు రాజకీయాలకు అతీతంగా అర్హులైన వారందరికి అందించడం జరుగుతుందన్నారు. ఇవి నిరంతరాయ ప్రక్రియ అని చివరి లబ్దిదారుకు అందేవరకు ఈపథకాలు అందించడం జరుగుతుందన్నారు. వచ్చేది మళ్లీ బిఆర్ఎస్ ప్రభుత్వమేనని దీమా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా జెడ్పిచైర్పర్సన్ డా తీగల అనితాహరినాద్ రెడ్డి మాట్టాడుతు చేసిన అభివృద్ధి సంక్షేమ పథకాలనుచేసినవారు చెప్పుకునే ధైర్యం పని చేసిన వారికి ఉంటుందన్నారు. అదే ధైర్యంతో వచ్చే ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని మళ్లీ ఒట్లు అడిగే హక్కు బిఆర్ఎస్ పార్టీకి మాత్రమే ఉన్నదన్నారు. ఈరోజు గ్రామాలు పట్టనాలకు దీటుగా నిలుస్తున్నాయని అన్ని వర్గాల ప్రజలు అనందంగా ఉన్నారని బిఆర్ఎస్ ప్రభుత్వం అమలు చేస్తున్న పథకాలు దేశానికే అదర్శంగా నిలుస్తున్నాయని తెలిపారు. ఈ సందర్భంగా తిమ్మాపురం గ్రామంలో అభివృద్ధి పనులను ప్రారంబించి మరికొన్ని ప్రతిపాదనలు చేయగా వాటి అమలుకు పూర్తిస్తాయిలో అమొదం తెలిపారు.ఈ కార్యక్రమంలో ఎంపిపి జ్యోతి, జెడ్పిటిసి బి జంగారెడ్డి, ఎఎంసి చేర్మెన్ ఎస్ సురేందర్‌రెడ్డి, పిఎసిఎస్ చేర్మెన్ డి చంద్రశేఖర్, మాజీ ఎంపిపి శోబాఈశ్వర్‌గౌడ్. సర్పంచ్ గోపాల్‌రెడ్డి, తో పాటు అయా గ్రామాల సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, బిఆర్ఎస్ నాయకులు ప్రజలు పెద్దసంఖ్యలో పాల్గొన్నారు.

కందుకూరు మండలం తిమ్మాపురం గ్రామంలో ప్రజలను ఉద్దేశించి మాట్లాడుతున్న మంత్రి సబితారెడ్డి

నరకం చూపుతున్న నానాజీపూర్ రోడ్డు

-శంకుస్థాపన చేసి రెండేళ్లు గడిచిన ముందుకు సాగని పనులు
-కాంట్రాక్టర్ అధికారుల నిర్లక్ష్యంతో ఇబ్బందుల పాలవుతున్న ప్రజలు

శంషాబాద్ సెప్టెంబర్25,ప్రభాతవార్త :
శంషాబాద్-షాబాద్ రోడ్డు నుండి కొత్తూరు మండలంలోని వివిధ గ్రామాలకు వెళ్లేందుకు శంషాబాద్ మండలంలోని నానాజీపూర్ మీదుగా ఉన్న రోడ్డును వెడల్పు చేయడం కోసం దాదాపు ఏడు కోట్ల రూపాయలు ప్రభుత్వం మంజూరు ఇచ్చింది. ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన పథకం కింద నానాజీపూర్,మక్తగూడ రెండేళ్లుగా నత్త నడుస్తున్నాయి.రెండు సంవత్సరాల క్రితం స్థానిక శాసన సభ్యుడు ,గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్ రెడ్డి చేతుల మీదుగా ఆర్భాటంగా శంకుస్థాపన చేయించిన పనులు మాత్రం ఎక్కడ వేసిన గొంగళి అక్కడే అన్న చందంగా తయారయ్యాయి.ఇంతవరకు పనులు ముందుకు సాగకపోగా ఉన్న రోడ్డు సైతం అధ్వానంగా మారి అడుగడుగున గుంతల మాయం అయ్యింది.సంబంధిత అధికారులు కానీ కాంట్రాక్టర్ గాని ఏమాత్రం శ్రద్ధ వహించకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని ఆయా గ్రామాల ప్రజలు ఆందోళన వ్యక్త చేస్తున్నారు.ముఖ్యంగా శంషాబాద్ -షాబాద్ రహదారి నుండి రాయలగూడ,నానాజీపూర్ మక్తగూడ వెళ్లే రోడ్డు పూర్తిగా అధ్వానంగా మారి వాహనాల రాకపోకలకు తీవ్ర అంతరాయంగా మారింది.కార్లు ఆటోలు జీపులు నడవలేని పరిస్థితి ఏర్పడింది.వర్షపు నీరు గుంటల్లో నిలిచిపోవడంతో ఆటోలు దిగబడి పోతున్నాయి.అతి కష్టం మీద వాహన చోదకులు తమ ప్రయాణం చేయాల్సి వస్తుంది.ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని ప్రయాణం చేయాల్సి వస్తుందని వాహన చోదకులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు.ప్రభుత్వం వెంటనే స్పందించి పనులను పూర్తి చేయాలని లేదంటే ఆందోళన చేస్తామని నానాజీపూర్ ఉప సర్పంచ్ మైలారం కృష్ణ,గ్రామ నాయకులు అయినాల కృష్ణా రెడ్డి,పిట్టల వెంకటయ్య గౌడ్,ప్రభాకర్ రెడ్డి,హెచ్చరించారు.దాదాపు రెండు సంవత్సరాలుగా తాము తీవ్ర ఇబ్బందులకు గురవుతున్న ప్రభుత్వం పట్టించుకోకపోవడం పట్ల ఆసహనం వ్యక్తం చేశారు.

బుడిదమైయంగా మారిన రోడ్డు

మంత్రి ఎర్రబెల్లి ఇచ్చిన హామీలను అమలు చేయాలి

-గ్రామ పంచాయతీ వర్కర్స్ డిమాండ్
-అక్టోబర్ 2నుంచి జెఎసి ఆధ్వర్యంలో సమ్మె
-మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ ముందు జరిగిన వర్కర్స్,జెఎసి నాయకుల ధర్నా..ఆందోళన

మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 25, ప్రభాతవార్త
గ్రామపంచాయతీ వర్కర్,కార్మికుల సమస్యలు పరిష్కరిస్తామని రాష్ట్ర పంచాయతీరాజ్‌శాఖ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు హామీ ఇచ్చినందున వెంటనే వాటిని అమలు చేయాలని తెలంగాణ గ్రామపంచాయతీ ఉద్యోగ,కార్మిక సంఘాల జెఎసి నాయకులు, మేడ్చల్ జిల్లా గ్రామపంచాయతీ వర్కర్స్,కార్మికులు జెఎసి నాయకులు డిమాండ్ చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద గ్రామపంచాయతీ వర్కర్స్,కార్మికులు, కార్మిక సంఘాల జెఎసి నాయకులు పాల్గొని ధర్నా చేసి నిరసనలు ఆందోళనలు వ్యక్తం చేశారు. మంత్రి ఎర్రబెల్లి ఇచ్చిన హామీని నిలబెట్టుకోవాలని వారు డిమాండ్ చేశారు. గత రెండు నెలల క్రితం 34రోజుల పాటు గ్రామపంచాయతీ వర్కర్స్ తమ న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం పరిష్కరించాలని నిరవధిక సమ్మెలో పాల్గొనటం జరిగిందని అన్నారు. అయితే మంత్రి ఎర్రబెల్లిని ఆగస్టు 7వ తేదీన జెఎసి నాయకులు మంత్రి ఇంటికి వెళ్లి కలిస్తే సమ్మెను విరమించి వస్తే సమస్యలు ప్రభుత్వం పరిష్కరిస్తుందని మంత్రి అనటంతో హామీ ఇవ్వటంతో సమ్మెను తాత్కాలికంగ ఆ మరుసటి రోజు 8వ తేదీ నుంచే సమ్మెను విరమించామని కార్మిక నాయకులతో చర్చలు జరిపారని వారు పేర్కొన్నారు. అయితే నెల రోజులు దాటినా ఇంత వరకు ఎలాంటి స్పందన లేకపోవటం బాధాకరమన్నారు. ఇంత వరకు గ్రామపంచాయతీ కార్మికుల సమస్యలు పరిష్కరించటానికి ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవటానికి కూడ చర్యలు తీసుకోకపోవటం దారుణమన్నారు. వెంటనే మంత్రి ఎర్రబెల్లి ఇచ్చిన హామీల పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని సిఎం కెసిఆర్ దృష్టికి తీసుకవెళ్లాలని వారు డిమాండ్ చేశారు. గ్రామపంచాయతీ ఉద్యోగ, కార్మికుల డిమాండ్లలో ఎక్కువగా ఆర్థికేతరంకు సంబంధించి ఉన్నట్లు కారోబార్, బిల్‌కలెక్టర్, గుమస్తాల సహాయ కార్యదర్శిలుగ నియామకం, ఈఎస్ఐ, పిఎఫ్, ప్రమాదభీమా, గుర్తింపు కార్డులు, 8గంటల పని, వారాంతపు, పండుగ సెలవులు లాంటివి సమ్మె విరమించిన వెంటనే తమ పరిధిలో పరిష్కరిస్తామని మంత్రి ఎర్రబెల్లి హామీ ఇచ్చారని, ఆర్థిక పరమైన డిమాండ్లను జిఒ 60ప్రకారం వేతనాలు పెంపు, ఇతర శాఖల, ప్రభుత్వ శాఖలు, స్కీంవర్కర్లు, స్థానిక సంస్థల, మున్సిపల్ కార్మికులవలే పిఆర్‌సి ప్రకారం 30శాతం వేతనాల పెంపు, మల్టీపర్పస్ వర్కర్ విధానం, పర్మినెంట్, రిటైర్మెంట్ బెనిఫిట్ ఈ డిమాండ్లు సిఎం కెసిఆర్‌తో మాట్లాడి సానుకూలంగ పరిష్కరిస్తామని హామీ ఇచ్చి సమ్మెను నాడు విరమింఎ ్జశారని గ్రామపంచాయతీ వర్కర్స్,కార్మిక జెఎసి నాయకులు పేర్కొన్నారు. ప్రధాన డిమాండ్లను పట్టించుకోకుండ చావు ఖర్చులు, ఇన్సురెన్స్‌కు మాత్రమే అధికారులు సర్కులర్ జారీ చేసి చేతులు దులుపుకున్నట్లు వారు తెలిపారు. గత 34రోజుల సమ్మె డిమాండ్లను దశలవారీగ పోరాటం చేయాలని, ప్రభుత్వం స్పందించకుంటే అక్టోబరు 2వ తేదీ నుంచి తిరిగి సమ్మెలోకి వెళ్లాలని జెఎసి నిర్ణయించిందని, మీ పరిధిలో ఉన్న సమస్యలను వెంటనే పరిష్కరించాలని వారు డిమాండ్ చేశారు. లేదంటే మరో సారి సమ్మెలోకి వెళ్లనున్నట్లు ఆందోళనలు తీవ్రతరం చేయనున్నట్లు గ్రామపంచాయతీ వర్కర్స్,కార్మిక జెఎసి నాయకులు పేర్కొన్నారు. అయితే ఇకనైన వెంటనే మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు స్పందించి గ్రామపంచాయతీ కార్మికులకు ఇచ్చిన హామీలను పరిష్కరించటానికి చర్చలు జరిపి డిమాండ్లను అమలు చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ ధర్నా కార్యక్రమంలో గ్రామపంచాయతీ వర్కర్స్,జెఎసి కార్మిక నాయకులు ఐఎఫ్‌టియు నాయకులు పి.శివబాబు, ఎం. శ్రీకాంత్, ఎం.పోచయ్య, శకుంతల, కమలమ్మ, కళమ్మ, సిఐటియు నాయకులు బి.లింగస్వామి, కిష్టప్ప, లక్ష్మణ్, ఆరోగ్యం, నర్సింహ్మ, ముత్యాలు, భారతి, సంతోష్, సుగుణ, యూసుఫ్, వీరస్వామి, ర్కిక,గ్రామపంచాయతీ వర్కర్స్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్ వద్ద గ్రామపంచాయతీ వర్కర్స్, కార్మిక జెఎసి నాయకులు ధర్నా చేసి ఆందోళన వ్యక్తం చేసిన దృశ్యం

డబుల్ బేడ్ రూమ్ ఇళ్ల కేటాయింపుపై స్టే

-అర్హులైన లబ్ధిదారులకు అందే వరకు పోరాటం : వీరేందర్ గౌడ్

హైదరాబాద్,రంగారెడ్డి జిల్లా ప్రతినిధి ప్రభాతవార్త :
తుక్కుగూడ మున్సిపాలిటీ పరిధిలో అర్హులకు చెందాల్సిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్ల కేటాయింపులలో జరిగిన అవకతవకలు అక్రమాలను గుర్తించి వాటిపై కోర్టు స్టే విధిస్తూ న్యాయస్థానం తీర్పు ఇవ్వడం పట్ల బిజెపి అధికార ప్రతినిధి తోడ్ల వీరేందర్ గౌడ్ హర్షం వ్యక్తం చేశారు.సోమవారం ఆయన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ....కోర్టు తీర్పు ప్రభుత్వానికి చెంపపెట్టు అన్నారు.ఇప్పటికైనా కళ్లు తెరిచి తప్పును సరిదిద్దుకోవాలని ఆయన రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.కాగా న్యాయస్థానం ఇచ్చిన తీర్పు తమ విజయంలో తోలి మెట్టు మాత్రమేనని తదుపరి అర్హులైన స్థానికులకు ఇండ్లు కేటాయించే విధంగా చూడటం తమ కార్యాచరణని పేర్కొన్నారు.అభివృద్ధి పేరిట మంత్రి సబితాఇంద్రారెడ్డి సాంస్కృతిక విధ్వంసం సృష్టిస్తే చూస్తూ ఊరుకోమని ప్రజాస్వామ్యంలో ఉన్నామన్న విషయాన్ని మంత్రి గుర్తుంచుకోవాలని న్యాయస్థానం వేసిన మొట్టికాయలు మించిన గుణపాఠం నేర్చుకోవాలని వీరేందర్ గౌడ్ హితువు పలికారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధ్యక్షుడు బొక్క నరసింహ రెడ్డి,తూక్కగూడ మున్సిపాలిటీ చైర్మన్ మధుమోహన్,కౌన్సిలర్లు,శివ కుమార్ గౌడ్ ,విలాస్,సీనియర్ నాయకులు మదన్ మోహన్ గుప్తా,నర్సింగ్ రావు,శ్రీనివాస్ యాదవ్, శ్రీనివాస్ నాయక్,అన్వేష్,స్మిత రెడ్డి,నాయకులు పాల్గొన్నారు.

అక్రమ నిర్మాణాన్ని అడ్డుకోండి

కొత్తూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :
కొత్తూర్ మున్సిపాలిటీలో అక్రమంగా నిర్మిస్తున్న నిర్మాణాన్ని అధికారులు సకాలంలో స్పందించి అడ్డుకోవాలని మైసమ్మకాలనీవాసులు మేకల శ్రీశైలం యాదవ్, మేకల రాజుయాదవ్ కోరారు. కొత్తూర్ మైసమ్మకాలనీలో రోడ్డుపై నిర్మిస్తున్న ఇంటిని తక్షణమే అధికారులు పరిశీలించాలన్నారు. గత రెండేళ్ల క్రితం రోడ్డుపై ఇంటి నిర్మాణాన్ని చేపడుతుండగా నాడు మున్సిపల్ అధికారులకు ఫిర్యాదు చేయడంతో అక్రమ నిర్మాణాన్ని నిలిపేశారని ఆ తర్వాత కొద్దికాలం అనంతరం చేపడుతున్నటువంటి అదే ఇంటి నిర్మాణం తిరిగి పూర్తిగా రోడ్డు పైకి వచ్చి ఇంటిని నిర్మిస్తున్నారని ఆరోపించారు. ఈదారి మైసమ్మ గుడి నుండి మున్సిపాలిటీ ఆఫీస్‌కి పోయేందుకు ఉపయోగపడుతుందన్నారు. ఈవి షయం పై మున్సిపాలిటీ అధికారులకు ఫిర్యాదు చేయగా వారంలో సమస్య పరిష్కారానికి కృషి చేస్తామన్న అధికారులు నేటికి 10రోజులు అవుతున్న అధికారులు స్పందించడం లేదని ఆరోపించారు. ఇకనైనా అధికార స్పందించి అక్రమ కట్టడాలపై చర్యలు తీసుకోవాలన్నారు.

అక్రమంగా నిర్మిస్తున్న గృహ నిర్మాణ

బీఆర్ఎస్ ప్రభుత్వ పాలనలోనే మున్సిపాలిటీల అభివృద్ధి

-మంత్రి మల్లారెడ్డి

గుండ్లపోచంపల్లి మున్సిపాలిటిలో అభివృద్ధి పనులను ప్రారంభించిన మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, సెప్టెంబర్ 25. ప్రభాతవార్త ః
రాష్ట్ర ప్రభుత్వ పాలనలోనే తెలంగాణలోని మున్సిపాలిటీలు అనూహ్య అభివృద్ధి సాదిస్తున్నాయని కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి అన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీ పరిధిలో రూ. 3.24 కోట్ల నిధులతో చేపడుతున్న అభివృద్ధి పనులకు మంత్రి సోమవారం ప్రారంభోత్సవాలు, శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో సీఎం కేసీఆర్, మంత్రి కేటీఆర్‌లు నిరంతరం కష్టపడుతూ తెలంగాణ అభివృద్ధికి పాటుపడుతున్నారని, వారి ఆధ్వర్యంలో మున్సిపాలిటీలు కూడ అభివృద్ధి దిశలో పయనిస్తున్నాయని తెలిపారు. నగర శివారులోని ఉన్న మేడ్చల్ నియోజకవర్గం అభివృద్ధిలో దూసుకుపోతున్నదని, మున్సిపాలిటీలల్లో కోట్ల నిధులతో అభివృద్ధి పనులు జరగుతున్నాయని అన్నారు. నియోజకవర్గంలోని పది మున్సిపాలిటీల్లో బహుళ అంతస్తుల భవణాలు ఏర్పాటు అవ్వతుండటంతో ప్రజలు అధిక సంఖ్యలో నివాసముండటానికి వస్తున్నారని, అందుకు అనుగుణంగా వసతులు సమకూరుస్తున్నామన్నారు. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటీలో అధిక నిధులు ఖర్చు చేసి అన్నింటికన్నా ఎక్కువ మొత్తంలో అభివృద్ధి జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మంత్రి మున్సిపాలిటీలోని వివిద యువజన సంఘాలు ఏర్పాటు చేసిన వినాయక మండపాల వద్ద గణపయ్యకు పూజలు నిర్వయించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ లక్ష్మీ శ్రీనివాస్‌రెడ్డి, వైస్ చైర్మన్ ప్రభాకర్, కమిషనర్ రాములు, కౌన్సిలర్లు మల్లికార్జున్ ముదిరాజ్, సాయిపేట శ్రీనివాస్, జైపాల్‌రెడ్డి, పెంటయ్య, బాల్‌రాజ్, వీణ, అంతోనమ్మ, సరస్వతి, మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, నాయకులు దేవేందర్, జనార్ధన్‌రెడ్డి, సంజీవ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

వినాయక నిమజ్జనం ప్రశాంతంగా జరుపుకోవాలి

-శోభ యాత్ర ఫిర్యాదుల కోసం కంట్రోల్ రూమ్ ఏర్పాటు : ఎస్పీ కోటిరెడ్డి

వికారాబాద్,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: వినాయక నిమర్జనం ప్రశాంతంగా జరిగేందుకు అందరు సహకరించాలని జిల్లా ఎస్పీ ఎన్.కోటిరెడ్డి సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. శోభాయాత్ర ఫిర్యాదుల కోసం ప్రత్యేక కంట్రోల్ రూం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. డీజే సౌండ్లకు అ ుమతులు లేవని, నిబంధన ఉల్లంఘిస్తే తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. తాండూర్ పట్టణం లో వినాయక నిమజ్జనం ప్రశాంతమైన వాతావరణం లో పూర్తి కావడం జరిగిందని, అదే విధంగా జిల్లాలో పరిగి సబ్ డివిజన్, వికారాబాద్ సబ్ డివిజన్, ఇతర మండలలో అన్ని చోట్ల నిమర్జనం సజావుగా నిర్వహించేందుకు ఉత్సవ కమిటీ సభ్యులు, యువకులు, ప్రజలు అందరు సహకరించాలని కోరారు. నిమర్జనం కోసం పనిచేసే వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఎస్పీ తెలిపారు. జిల్లా లో వినాయక నిమర్జనం, శోభాయాత్రను పురస్కరించుకుని జిల్లా లో ఇప్పటికే అన్నీ పోలీస్ స్టేషన్ పరిధిలలో వివిధ శాఖల అధికారులు, ప్రజలతో శాంతి సమావేశాలు నిర్వహించడం జరిగిందని పేర్కొన్నారు. ప్రజలు, ఉత్సవ కమిటీ సభ్యులు తప్పని సరిగా పోలీస్ అధికారుల సలహాలు, సూచనలు ఖచ్చితంగా పాటించాలని, నిమజ్జనం రోజున నిర్వహించే శోభాయాత్ర, వినాయకుల ఊరేగింపునకు పోలీసు శాఖతో పాటు మున్సిపల్, రెవె న్యూ, వైద్యం, విద్యుత్, ఆర్అండ్‌బీ తదితర శాఖల అధికారులు వారి శాఖల తరుపున ఏర్పాట్లు చేయడం జరుగుతుందని తెలిపారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా శోభాయాత్రలలో కంట్రోల్ రూం ఏర్పాటు చేయనున్నట్లు పేర్కొన్నారు. పోలీసు శాఖ ద్వారా భారీ బందోబస్తు ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ఊరేగింపులో డీజే సౌండ్ కు ఎలాంటి అ ుమతులు లేవని ఎస్పీ తెలిపారు. బ్యాండ్ బాజాలతో, ఇతర వాయిద్యాలతో ఊరేగింపు చేసుకోవాలన్నారు. ప్రజలు ఎలాంటి ఘర్షణకు పాల్పడకుండా, పుకార్లను నమ్మకుండా ఊరేగింపు ప్రశాంతంగా జరిగేలా పోలీస్ అధికారులకు సహకరించాలని ఆయన కోరారు. పోలీస్ అధికారుల సలహాలు సూచనలు ఖచ్చితంగా పాటించి ఎలాంటి అవాంఛనీయమైన సంఘటనలు జరగకుండా ప్రశాంతంగా నిమర్జనం జరుపుకోవాలని సూచించారు. పోలీస్ అధికారుల సూచనలు పాటించని వారిపైన కఠినమైన చర్యలు తీసుకుంటాం అని, డిజే లు పెడితే కేసులు నమోదు చేసి, సీజ్ చేయడం జరుగుతుంది హెచ్చరించారు.

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను ప్రభుత్వం పరిష్కరించాలి

షాబాద్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :
అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని సీఐటీయూ రంగారెడ్డి జిల్లా సహాయ కార్యదర్శి అల్లి దేవేందర్ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో అంగన్‌వాడీ టీచర్ల రాష్ట్రవ్యాప్త సమ్మెలో భాగంగా మానవహారం నిర్వహించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ.... అంగన్‌వాడీ

మంత్రి మల్లారెడ్డి సమక్షంలో బిఆర్ఎస్‌లో చేరిక

పార్టీలో చేరిన వార్డు సభ్యులకు కండువా కప్పుతున్న కార్మికశాఖ మంత్రి మల్లారెడ్డి

మేడ్చల్, సెప్టెంబర్ 25. ప్రభాతవార్త ః
మేడ్చల్ మండలంలోని పూడూర్ గ్రామంలోని కాంగ్రెస్ పార్టీకి చెందిన పంచాయతీ వార్డు సభ్యులు కార్మికశాఖ మంత్రి సమక్షంలో సోమవారం బిఆర్ఎస్‌లో చేరారు. ఈ సందర్భంగా వారికి మంత్రి కండువా కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. కాంగ్రెస్‌కు చెందిన గ్రామ వార్డు సభ్యులు శశి కుమార్ యాదవ్, జనార్ధన్ యాదవ్‌తో పాటు మరో వార్డు సభ్యుడు మాణిక్యం సర్పంచ్ బాబు యాదవ్, మార్కెట్ కమిటి చైర్మన్ భాస్కర్ యాదవ్, బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు దయానంద్ యాదవ్ ఆధ్వర్యంలో బోయిన్‌పల్లిలోని మంత్రి నివాసానికి వెళ్లి బిఆర్ఎస్‌లో చేరారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ మల్కాజ్‌గిరి పార్లమెంట్ ఇంచార్జ్ మర్రి రాజశేఖర్‌రెడ్డి, మేడ్చల్ అసెంబ్లీ ఇంచార్జ్ మహేందర్‌రెడ్డి, గ్రామ ఉప సర్పంచ్ వెంకటేష్, బిఆర్ఎస్ సీనియర్ నాయకుడు, గుండ్లపోచంపల్లి మాజీ సర్పంచ్ శ్రీనివాస్‌రెడ్డి, వార్డు సభ్యుడు శ్రీకాంత్, గ్రామ శాఖ పార్టి అధ్యక్షుడు కృష్ణ, నాయకులు శంకర్, నాగేష్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

చంద్రధన గ్రామంలో కాంగ్రెస్ జెండా ఆవిష్కరణ

సమావేశంలో మాట్లాడుతున్న వంశీచంద్

తలకొండపల్లి సెప్టెంబర్25,ప్రభాతవార్త : పేదలకు న్యాయం జరగాలంటే కాంగ్రెస్ ప్రభుత్వం వస్తేనే న్యాయం జరుగుతుందని చల్ల వంశీచంద్ రెడ్డి పేర్కొన్నారు.సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని చంద్రధన గ్రామంలో సోనియా గాంధీ ప్రకటించిన ఆరు గ్యారెంటి హామీల వివరించే కార్యక్రమానికి చల్ల వంశీ చంద్ రెడ్డి ముఖ్యఅతిథి హాజరై జెండా ఆవిష్కరించారు. అనంతరం గడగడపకు వెళ్లి కాంగ్రెస్ పథకాలను వివరించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ....కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే ప్రటించిన ఆరు గ్యారెంటీ పథకాలను పేదలకు అందజేస్తుందని కోరారు.కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసి గెలిపించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దోకూరు ప్రభాకర్ రెడ్డి,రంగారెడ్డి,జిల్లా వైస్ ప్రెసిడెంట్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి,యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జనార్ధన్ రెడ్డి,అసెంబ్లీ సోషల్ మీడియా కన్వీనర్ అజిమ్,సీనియర్ నాయకుడు డిగ్రీ కృష్ణ ,ఎన్ఎస్‌యుఐ మండల అధ్యక్షుడు రమేష్ నాయక్,చంద్రధన మాజీ సర్పంచ్ రాములు ,నాయకులు డేవిడ్,శంకర్,పబ్బతి వెంకటయ్య,తదితరులు పాల్గొన్నారు.

కమిషనర్‌కు బిజెపి నాయకుల వినతి

గుండ్లపోచంపల్లి మున్సిపల్ కమిషనర్ రాములుకు వినతి పత్రం అందజేస్తున్న బిజెపి నాయకులు

మేడ్చల్, సెప్టెంబర్ 25. ప్రభాతవార్త ః
గుండ్లపోచంపల్లి మున్సిపల్ కార్యాలయ ఎదురుగా ఉన్న చౌరస్తాలో ఎలాంటి విగ్రహాల ఏర్పాటు చేయకుండా చూడాలని కోరుతూ మున్సిపల్ కమిషనర్ రాములుకు బిజెపి నాయకులు సోమవారం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి మేడ్చల్ అసెంబ్లీ కన్వీనర్ మోహన్‌రెడ్డి మాట్లాడుతూ మున్సిపాలిటీలో పెరుగుతున్న జనాభను దృష్టిలో ఉంచుకుని ప్రజలకు అవసరమగు వసతులను కల్పించి ఇబ్బంది లేకుండా చూడాలని ఈ సందర్భంగా కోరాడు. మున్సిపల్ కార్యాలయ ఎదురుగా ఉన్న చౌరస్తాలో విగ్రహాలను ఏర్పాటు చేయడం వల్ల ప్రజలు, వాహనదారులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపాడు. చౌరస్తాలో విగ్రహాల ఏర్పాటుకు అనుమతి ఇవ్వరాదని కోరాడు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ బిజెపి అధ్యక్షుడు శ్రీనివాస్ ముదిరాజ్, మున్సిపల్ కౌన్సిలర్ సరస్వతి, నాయకులు శ్రీధర్ ముదిరాజ్, నవీన్ కుమార్, శ్రీకాంత్, డేనియల్, విరాట్ తదితరులు పాల్గొన్నారు.

వినాయకుల మండపాలను సందర్శించిన మంత్రి మల్లారెడ్డి

మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలో వినాయకున్ని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న ఎంపిపి, సర్పంచు,డిసిఎంఎస్‌వైస్‌చైర్మన్, తదితరులు

శామీర్‌పేట, సెప్టెంబరు 25, ప్రభాతవార్త
శామీర్‌పేట, మూడుచింతలపల్లి మండలాల్లో వినాయకుల మండపాలను రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి సందర్శించి వినాయకుల ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. సోమవారం రాత్రి శామీర్‌పేట, బొమ్మరాసిపేట్ గ్రామాల్లో, మూడుచింతలపల్లి మండలంలోని జగ్గంగూడలోని వినాయకుల మండపాలను సందర్శించి ఆయా గ్రామాల్లో ఏర్పాటు చేసిన వినాయకులను దర్శించుకుని పూజలు చేశారు. ఈ సందర్భంగ ఆయా గ్రామాల్లో నిర్వాహకులు మంత్రి మల్లారెడ్డిని సన్మానించారు. ఈ సందర్భంగ మంత్రి మల్లారెడ్డి మాట్లాడుతూ ప్రతి ఒక్కరు ఆధ్యాత్మికతలో ఉంటే మానసిక ప్రశాంతత కల్గుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపిపిలు,జడ్పీటిసి, పలువురు సర్పంచులు, ఎంపిటిసిలు, మండలాల పార్టీ అధ్యక్షులు, గ్రామాల బిఆర్ఎస్ నాయకులు, భక్తులు, నిర్వాహకులు పాల్గొన్నారు. ఆయా గ్రామాల్లో వినాయకుల ఉత్సవాలను పురస్కరించుకుని పూజల తరువాత అన్నదాన కార్యక్రమాలను నిర్వహించారు.

అంబులెన్స్‌లో ప్రసవం.. తల్లీ బిడ్డలు క్షేమం

మేడ్చల్, సెప్టెంబర్ 25. ప్రభాతవార్త ః అంబులెన్స్ వాహనంలో సిబ్బంది పురుడు పోసి తల్లీ, బిడ్డలను క్షేమంగా ఆస్పత్రికి తరలించిన సంఘటన మేడ్చల్‌లో జరిగింది. గుండ్లపోచంపల్లి మున్సిపాలిటికి చెందిన రాజేశ్వరికి సోమవారం ఉదయం పురుటి నొప్పులు రావడంతో 108 అంబులెన్స్‌కు ఫోన్ చేసి సమాచారం ఇచ్చారు. వెంటనే వచ్చిన 108 వాహనంలో మేడ్చల్‌లోని ఆస్పత్రికి తరలిస్తుండగా నొప్పులు పెరుగడంతో మార్గమద్యలోని అయోధ్య చౌరస్తా వద్ద ఆమె అంబులెన్స్‌లోనె సిబ్బంది ఈఎంటీ సీతారాం, పైలెట్ మోహన్‌రెడ్డిలు ఆమెకు పురుడు పోయడంతో ఆడబిడ్డకు జన్మనిచ్చింది. అనంతరం ఇద్దరిని మేడ్చల్ పట్టణంలోని ప్రభుత్వ దవాఖానాకు తరలించారు.

కాంగ్రెస్ పార్టీ గ్యారంటీ స్కీమ్ పథకాలతో పేదలకు మేలు

-ఏఐసీసీ కార్యదర్శి చల్లా వంశీచంద్‌రెడ్డి

ఆమనగల్లు, సెప్టెంబర్25, ప్రభాతవార్త:
వచ్చే ఎన్నికలలో కాంగ్రెస్‌పార్టీ అఖండ విజయం సాధించి తెలంగాణలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేస్తుందని ఏఐసీసీ కార్యదర్శి, కల్వకుర్తి మాజీ ఎమ్మెల్యే చల్లా వంశీచంద్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. కాంగ్రెస్‌పార్టీ ప్రకటించిన ఆరు గ్యారంటీ స్కీం పథకాలతో పేద, మధ్య తరగతి ప్రజలకు ఎంతో మేలు చేకూరుస్తుందని, ఇచ్చిన మాటను నిలుపుకోవడం కాంగ్రెస్‌పార్టీకే సాధ్యమని ఆయన ఉద్ఘాటించారు. ఆమనగల్లు మండలం ఆకుతోటపల్లి గ్రామంలో సోమవారం మండల కాంగ్రెస్‌పార్టీ ఆధ్వర్యంలో గడప గడపకు ఆరు గ్యారంటీ స్కీం ప్రచార కార్యక్రమాన్ని చేపట్టారు. కార్యక్రమానికి చల్లా వంశీచంద్‌రెడ్డి ముఖ్య అతిథిగా విచ్చేసి మాజీ జడ్పీటీసీ శ్రీపతి శ్రీనివాస్‌రెడ్డి, సీనియర్ నాయకులు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు యాట నర్సింహ్మా, డీసీసీ అధికార ప్రతినిధి శ్రీనివాస్‌రెడ్డి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో కలిసి ప్రచారంలో పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రకటించిన ఆరు స్కీంలు బంగారు తెలంగాణకు నాంధి కానున్నాయన్నారు. తెలంగాణ రాష్ట్రాన్ని ఏర్పాటు చేసేందుకు కాంగ్రెస్‌పార్టీ ఎన్నో ఒడుదుడుకులకు లోనైందన్నారు. తెలంగాణ ప్రజానీకానికి ఆరు దశాబ్దాల స్వరాష్ట్ర కలలను సాకారం చేసిన ఘనత కాంగ్రెస్‌పార్టీ దక్కుతుందన్నారు. ఎన్నో అవరోధాలు, అడ్డంకులు, నష్టాలను ఎదుర్కొని కాంగ్రెస్‌పార్టీ అధినేత్రి సోనియాగాంధీ తెలంగాణ రాష్ట్రాన్ని ప్రకటించిందన్నారు. బలిదానాలతో పోరాడి సాధించుకున్న తెలంగాణ రాష్ట్రాన్ని ముఖ్యమంత్రి కేసీఆర్ అధోగతి పాలు చేశారన్నారు. ముఖ్యమంత్రి కేసీఆర్ అసమర్థపాలనతో గడిచిన 9ఏళ్ళ కాలంలోనే రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టి ప్రజలను అధోగతి పాలు చేశారన్నారు. కల్వకుంట్ల కుటుంబం రాష్ట్ర సంపదనను పూర్తిగా దోచుకుందని వంశీ విమర్శించారు. ఎన్నో ఆశలతో సాధించుకున్న ప్రత్యేక రాష్ట్రాన్ని బంగారు తెలంగాణగా తీర్చిదిద్దాలంటే అది కేవలం కాంగ్రెస్ పార్టీకే సాధ్యపడుతుందని చల్లా ధీమా వ్యక్తం చేశారు. తెలంగాణ ప్రజల రాష్ట్ర కలను కాంగ్రెస్‌పార్టీ నెరవేర్చిందన్నారు. కార్యక్రమంలో నాయకులు కృష్ణానాయక్, వస్పుల శ్రీశైలం, అలీమ్, జగన్, సురేష్‌నాయక్, పార్వతి, ఖాదర్, షఫీ, బాలు, సాజిద్, మహేశ్, సుదర్శన్, శ్రీకాంత్, ఫరీద్, సురేష్, జహాంగీర్‌బాబా పాల్గొన్నారు.



ఆకుతోటపల్లిలో ప్రచారం చేస్తున్న చల్లా వంశీచంద్‌రెడ్డి

నిరుద్యోగులను నట్టేట ముంచుతున్న కెసిఆర్ పాలనకు చరమగీతం పాడాలి

జిల్లా కలెక్టరేట్ కార్యాలయం ముందు ధర్నా చేస్తున్న దొడ్డి శ్రీనివాస్, తదితర బీఎస్పీ పార్టీ నాయకులు

షాద్‌నగర్, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త) :
ఉద్యోగాల నోటిఫికేషన్లు వేసి పరీక్షలు సక్రమంగా నిర్వహించకుండా నిరుద్యోగుల జీవితాలతో చెలగాటం ఆడుతూ వారి నట్టేటా ముంచుతున్న ఈ ముఖ్యమంత్రి కేసీఆర్ పాలనకు చరమగీతం పాడాలని షాద్‌నగరన బీఎస్పీ నాయకుడు దొడ్డి శ్రీనివాస్ డిమాండ్ చేశారు. జిల్లా బీఎస్పీ పార్టీ జిల్లా వెస్ట్ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల జయసింహా, జిల్లా ఇంఛార్జులు గ్యార జగన్, గన్నోజు మహేష్‌చారి, కోశాధికారి మణుగూరు రాంప్రసాద్‌గౌడ్, జిల్లా మహిళా కన్వీనర్ కంబాలపల్లి శాంతలతో కలిసి సోమవారం రంగారెడ్డి జిల్లా కలెక్టరేట్ కార్యాలయాన్ని ముట్టడించే కార్యక్రమాన్ని చేపట్టడంతో షాద్‌నగర్ నియోజకవర్గం నుంచి బీఎస్పీ నాయకుడు దొడ్డి శ్రీనివాస్ ఆధ్వర్యంలో భారీగా ఆ పార్టీ నాయకులు, కార్యకర్తలు తరలి వెళ్లారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... ముఖ్యమంత్రి కేసీఆర్ అవలంబిస్తున్న ప్రజా వ్యతిరేక విధానాల పట్ల, మోసపూరిత ఉద్యోగ ప్రకటన వల్ల ఎంతో మంది ఇబ్బందులు పడుతున్నారని, విద్యార్థులారా ఇప్పటికైన మెల్కోని వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో కేసీఆర్ ప్రభుత్వాన్ని గద్దె దించేలా కృషి చేయాలని ఆయన పిలుపునిచ్చారు. గ్రూప్ 1 పరీక్షలను రద్దు చేయడం వల్ల ఎంతో మంది నిరుద్యోగుల జీవితాలు ఆగమైపోయాయని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కేసును సీబీఐకి అప్పజెప్పాలని, నిరుద్యోగులకు సరియైన న్యాయం జరిగేలా చూడాలని ఆయన డిమాండ్ చేశారు. కలెక్టరేట్ ముట్టడి కార్యక్రమంలో జిల్లా వెస్ట్ జిల్లా అధ్యక్షుడు రాచమల్ల జయసింహా, జిల్లా ఇంఛార్జులు గ్యార జగన్, గన్నోజు మహేష్‌చారి, కోశాధికారి మణుగూరు రాంప్రసాద్‌గౌడ్, జిల్లా మహిళా కన్వీనర్ కంబాలపల్లి శాంత, షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ గుండేటి నరసింహా, వడ్డే మల్లేష్, నియోజకవర్గ ఎగ్జిక్యూటీవ్ కమిటీ మెంబర్ బాలయ్య, అసెంబ్లీ బీవీఎఫ్ కన్వీనర్ తొండపల్లి దర్శన్ తదితరులు పాల్గొన్నారు.

- షాద్‌నగర్ బీఎస్పీ నేత దొడ్డి శ్రీనివాస్
- జిల్లా కలెక్టరేట్ ముట్టడి చేసిన బీఎస్పీ పార్టీ నాయకులు

కళాశాల యాజమాన్యం చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే తనపై ఆరోపణలు

-విలేకరుల సమావేశంలో హిట్స్ కళాశాల మాజీ ప్రన్సిపల్ జీవన్

పూడూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :
కళాశాల యాజమాన్యం చేసిన తప్పిదాలను కప్పిపుచ్చుకునేందుకే హోలీమేరీ (హిట్స్) విద్యాసంస్థల చైర్మన్ వరప్రసాద్‌రెడ్డి,మరికొందరితో కలిసి తనపై లేనిపోని ఆరోపణలు చేశారని మాజీ ప్రిన్సిపల్ జీవన్ ఆగ్రహం వ్యక్తం చేశారు.సోమవారం పూడూరు మండలం పరిధిలోని మన్నెగూడ అతిథి గృహంలో విలేకరుల సమావేశాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఎన్నెపల్లి హిట్స్ బిఈడిఅండ్‌డిఈడి కళాశాలలో రూ.38లక్షలకు పైచిలుకు విద్యార్థుల ఫీజులను ప్రాడ్ చేశానని శనివారం విలేకరుల సమావేశంలో చైర్మన్ చెప్పడం సిగ్గుచేటన్నారు.తాను కళాశాలలో సుమారు 10 సంవత్సరాలు ప్రిన్సిపల్‌గా విధులు నిర్వహించానని,ఏనాడుకుడా నిధుల దుర్వినియోగం చేయలేదన్నారు.కళాశాల యాజమాన్యం విద్యార్థులనుండి వసూలుచేసే అధిక ఫీజుల విషయం బయటపడకుండా ఉండేందుకు తనకంటే ముందునుంచే కళాశాల రశీదులు కాకుండా తెల్ల కాగితాలపై రశీదులు ఇచ్చేవిధంగా ఆవేశించిందని వివరించారు. తనను నుండి కళాశాల అకౌంట్స్ మొత్తం మూడు,నాల్గు నెలలకోమారు సెక్రటరీ విజయశారదారెడ్డి చూసుకునేవారన్నారు.తనతోపాటు మరో 5మంది సిబ్బందికి నాల్గున్నర నెలల జీతాలుకూడా ఇవ్వలేదని ఆరోపించారు.తాను కళాశాల డబ్బులను ప్రాడ్ చేసినట్లు ఆరోపిస్తున్న చైర్మన్ వరప్రసాద్‌రెడ్డి తాను కళాశాలనుండి వెళ్లి సంవత్సరం గడిసినా ఎందుకు చర్యలు తీసుకోలేదని ప్రశ్నించారు.తాను విద్యార్థుల నుండి వసూలు చేసింది రూ.11 లక్షల,19 వేల 140 కాగా,రూ.2 లక్షల,76వేల 5వందలు వెంకటేశం ద్వారా కళాశాలకు ఖర్చు చేశామని, మిగతా రూ.8లక్షల 56వేల 8వందలు బ్యాంకు ద్వారా చెల్లించడం జరిగిందని తెలిపారు.తాను ఎక్కడా ట్యాంపరింగ్ చేయలేదని,హిట్స్ కళాశాలను లీజుకు తీసుకుందామన్న దురుద్దేశంతో గతంలో ఇక్కడ పనిచేసిన ఎస్‌జిటి ప్రభుత్వ ఉపాధ్యాయుడు అచ్యుత్‌రెడ్డి,బాలాజీ అనేవ్యక్తులు యాజమాన్యంతో కుమ్మక్కై తనపై కుట్రపూరిత ఆరోపణలు చేస్తున్నారని ఆవేధన చెందారు.ఓ ప్రభుత్వ ఉపాధ్యాయుడికి మన్నెగూడలో భగీరథ కాలేజ్ ఆఫ్ ఎడ్యూకేషన్,షాహనావాజ్ ఆఫ్ ఎడ్యూకేషన్, నర్సాపూర్ బిఈడీ కళాశాలలు ఎలా ఉంటాయని ప్రశ్నించారు.హిట్స్ కళాశాలతోపాటు పైన పేర్కొన కళాశాలల్లో అర్హత పొందిన సిబ్బంది ఒక్కరుకూడా లేరని,ఈ యాజమాన్యానికి స్కిల్ డెవలప్‌మెంట్ స్కాంలో కూడా ప్రమేయం ఉందని ఆరోపించారు. తాను ఎక్కడికికూడా పారిపోలేదని విద్యార్థులకు అందుబాటులోనే ఉన్నాని వివరించారు.

రాబోయే ఎన్నికల్లో మండల నుంచి భారీ మెజార్టీ తీసుకురావాలి : ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి సెప్టెంబర్25,ప్రభాతవార్త
రానున్న అసెంబ్లీ ఎన్నికల్లో కల్వకుర్తి నియోజకవర్గంలోని తలకొండపల్లి మండలం నుంచి అత్యధిక భారీ మెజార్టీనీ బిఆర్ఎస్ కార్యకర్తలు తీసుకురావాలని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.సోమవారం తలకొండపల్లి మండలంలోని పడకల్ గేట్ సమీపంలో గల ఫంక్షన్‌లో హాల్‌లో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి నిర్మల శ్రీశైలం గౌడ్ ,మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్‌తో కలిసి విలేకరుల సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ...రాష్ట్రంలోని కెసిఆర్ ప్రభుత్వం అన్ని రంగాలలో దూసుకుపోతుందన్నారు.ఈ మధ్యకాలంలోనే తలకొండపల్లి మండలానికి వివిధ అభివృద్ధి పనుల కోసం 22.33 కోట్ల రూపాయలు మంజూరయ్యయని తండాలకు రోడ్డు నిర్మించేందుకు నిధులు మంజూరు చేసినట్లు తెలిపారు.మండలంలోని వివిధ గ్రామాల్లో 5కోట్ల రూపాయల నిధులతో ప్రారంభోత్సవాలు ,శంకుస్థాపనలు చేసినట్లు చెప్పుకోచ్చారు.మండలంలో బిఆర్ఎస్ కార్యకర్తలు అందరూ స్వచ్ఛందంగా పనిచేసి భారీ మెజార్టీ వచ్చేందుకు కృషి చేయాలన్నారు.

రౌండ్ టేబుల్ ఇండియా సేవలు అభినందనీయం

- కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్‌యాదవ్

భూమిపూజ చేస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్

కొత్తూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త :
హరిజనవాడ పాఠశాల నిర్మాణాన్ని చేపట్టిన రౌండ్ టేబుల్ ఇండియా సేవలు మరువలేనివని కొత్తూర్ మున్సిపల్ చైర్‌పర్సన్ బాతుక లావణ్యదేవేందర్ యాదవ్ అన్నారు. రౌండ్ టేబుల్ ఇండియా, లేడిస్ వింగ్ స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో కొత్తూర్ 11వ వార్డు హరిజనవాడలో ప్రైమరీ స్కూల్ అదనపు గదుల నిర్మాణానికి మున్సిపల్ చైర్‌పర్సన్ భూమిపూజ చేశారు. ఈసందర్భంగా చైర్‌పర్సన్ మాట్లాడుతూ.... 30 ఏళ్ల నుండి ఇక్కడి విద్యార్థులు ఇరుకు గదుల్లో ఇబ్బందులు పడుతున్నారన్నారు.వారి బాధలను గుర్తించిన రౌండ్ టేబుల్ ఇండియా అదనపు గదుల నిర్మాణానికి ముందుకు రావడం ప్రశంసానీయమన్నారు. ఈకార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మెన్ డోలి రవీందర్, ఎంఈవో కృష్ణారెడ్డి, ఉన్నత పాఠశాల హెచ్ఎం అంగూర్ నాయక్, రౌండ్ టేబుల్ ఇండియా, లేడీస్ వింగ్ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు పంకజ్ రోషిని, ధీరజ్, విమల్‌కుమార్, సంగీత, సిగ్నోడియా, ఆశోక్ అగర్వాల్, స్థానికులు కర్రోళ్ల లక్ష్మయ్య, శివకుమార్, బాలరాజు, శ్రవణ్‌కుమార్ తదితరులు ఉన్నారు.

పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జీవితం స్ఫూర్తిదాయకం : దేవేందర్‌రెడ్డి

కందుకూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:
పండిత్ దీన్‌దయాల్ ఉపాధ్యాయ జీవితం నేటి సమాజానికి స్ఫూర్తి దాయకమని వారు సూచించిన మార్గంలో ముందుకు సాగాలని మహేశ్వరం అసెంబ్లీ బిజెపి కన్వీనర్ ఎల్మటిదేవేందర్‌రెడ్డి పిలుపునిచ్చారు. సోమవారం దీన్‌దయాల్ ఉపాధ్యాయ జయంతి సందర్భంగా కందుకూరు మండలంలో బిజెపి అధ్వర్యంలో వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పించారు. ఈ కార్యక్రంలో జిల్లా నాయకులు కొతం జంగారెడ్డి, బాల్‌రాజ్ యాదవ్‌మండల పార్టీ ఉపాధ్యక్షులు సురసాని బూమిరెడ్డి, జిల్లా యువమోర్చా కార్యదర్షి కళ్ళెం సుదాకర్‌రెడ్డి, గంగుల మెంకట్‌రెడ్డి, ఎల్మటి ప్రవీన్‌రెడ్డి, నర్సింహ్మయాదవ్, తదితరులు పాల్గొన్నారు.

దీన్‌దయాల్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాలులు అర్పింస్తున్న బిజెపి నాయకులు

జిఓ 142పై ఆందోళనలు,అపోహలు వద్దు

-జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు,జిల్లా ఉద్యోగుల జెఎసి చైర్మన్ రవిప్రకాశ్

మేడ్చల్ జిల్లా ప్రతినిధి సెప్టెంబరు 25, ప్రభాతవార్త
ఆరోగ్యశాఖలో ఉద్యోగుల రేషనలైజేషన్ కొరకు ఇటీవల వచ్చిన జిఓ 142పైన ఆరోగ్యశాఖ ఉద్యోగులు ఎలాంటి ఆందోళనలకు, అపోహలకు గురికావద్దని మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు, ఉద్యోగుల జెఎసి చైర్మన్ బి.రవిప్రకాశ్ స్పష్టం చేశారు. సోమవారం మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో టిఎన్‌జిఓస్ జిల్లా కార్యవర్గం, వివిధ యూనిట్ల,ఫోరమ్ అధ్యక్ష,కార్యదర్శులు,ప్రాథమిక సభ్యులతో సమావేశంను నిర్వహించారు. ఈ సందర్భంగ జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్ మాట్లాడుతూ రేషనలైజేషన్ కొరకు ఆరోగ్యశాఖ ఉద్యోగుల కోసం వచ్చిన జిఓ 142పై నెలకొన్న ఆందోళనకరమైన పరిస్థితితులు లేవని ఉద్యోగులకు స్పష్టత ఇచ్చారు. ఇటీవలనే కేంద్ర సంఘం ఈసి సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ దృష్టికి తీసుకవెళ్లెందుకు మేడ్చల్ జిల్లా ఆరోగ్యశాఖ ఉద్యోగుల తరపున జిఓ 142పై వినతిపత్రాన్ని కేంద్ర సంఘం అధ్యక్షులు మామిళ్ల రాజేందర్‌కు సమర్పించారని, టిఎన్‌జిఓస్ అన్ని వేళలల వైద్యఆరోగ్యశాఖ ఉద్యోగుల పక్షాన నిలుస్తుందని వారికి భరోసా ఆయన ఇచ్చారు. ఉద్యోగులకు ఇబ్బందికల్గించే నిర్ణయాలు ప్రభుత్వం తీసుకోదని, ప్రజల శ్రేయస్సు దృష్ట్యా పాలనపరమైన చర్యల వల్ల కొంత ఇబ్బంది కల్గిందని, రానున్న భావి తరాలకు మేలుచేసే నిర్ణయం ఉంటుందన్నారు. దానికి ఉద్యోగులుగ మన వంతు బాధ్యతగా కృషి చేయాలన్నారు. దేశం హర్షించే విధంగ తెలంగాణ రాష్ట్రంలో 33జిల్లాలో ప్రతి జిల్లాలో వైద్యకళాశాల స్థాపించటం గర్వకారణమన్నారు. వివిధ యూనిట్ల,ఫోరమ్ అధ్యక్షులు జిల్లా అధ్యక్షులు బి.రవిప్రకాశ్‌కు వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సమావేశంలో కేంద్ర సంఘం ఇసి మెంబర్ పాలుబాయి ఈశ్వర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రటరీ పద్మ, ఈసి సభ్యులు శ్రీచంద్, కుత్బుల్లాపూర్ యూనిట్ అధ్యక్షులు,కార్యదర్శులు నజీమా,సత్యజ్యోతి, మల్కాజ్‌గిరి యూనిట్ కోశాధికారి అరుణ,మేడ్చల్ యూనిట్ అధ్యక్షులు శ్రీనివాస్, మెడికలన హెల్త్ ఫోరం అధ్యక్ష,కార్యదర్శులు సత్యం, ప్రకాశ్, తదితరులు పాల్గొన్నారు.

మేడ్చల్ జిల్లా కలెక్టరేట్‌లో జరిగిన టిఎన్‌జిఓస్, ఉద్యోగుల సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా టిఎన్‌జిఓస్ అధ్యక్షులు,జెఎసి చైర్మన్ బి.రవిప్రకాశ్,పాల్గొన్న టిఎన్‌జిఓస్ నాయకులు

అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీసా వేతనం రూ.26 వేలు ఇవ్వాలి : సీఐటీయూ

పోచారం మున్సిపల్ రాజీవ్ గృహ కల్పకాలనీలో అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలు పరిష్కరించాలని కోరుతూ సంతకాల సేకరణ చేస్తున్నా సీఐటీయూ మండల కార్యదర్శి సునీత

ఘట్‌కేసర్ రూరల్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త:
అంగన్‌వాడీ కార్యకర్తలకు కనీసా వేతనం 26 వేలు ఇవ్వాలని సీఐటీయూ మండల కార్యదర్శి ఎన్. సబిత డిమాండ్ చేశారు. పోచారం మున్సిపల్ రాజీవ్ గృహ కల్పకాలనీలో సోమవారం అంగన్‌వాడీల ఉద్యోగ భద్రత కొరకు సీఐటీయూ ఆధ్వర్యంలో సంతకాల సేకరణ కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా సీఐటీయూ మండల కార్యదర్శి మాట్లాడుతూ అంగన్‌వాడీలకు కనీసా వేతనం 26 ఇవ్వాలని, వీరిని ప్రభుత్వ ఉద్యోగులుగా గుర్తించి ఉద్యోగ భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. ఇటీవలఉద్యోగుల సమ్మెపై ఐసీడీఎస్ మంత్రి సత్యవతి రాథోడ్ మాట్లాడుతూ అంగన్‌వాడీ ఉద్యోగులపై అవాస్తవాలు మాట్లాడారని దేశంలో ఏ రాష్ట్రంలో లేని వేతనాలు తెలంగాణలో ఇస్తున్నామని చెప్పడం హాస్యాస్పదమని అన్నారు. ఇదీ కేంద్ర ప్రభుత్వ పథకం అయితే బీఆర్ఎస్ నేతలు సమ్మెలో ఎందుకు పాల్గొనడం లేదని ప్రశ్నించారు. పోరాడి సాధించుకున్న తెలంగాణ ధనిక రాష్ట్రంలో అంగన్‌వాడీలు ఆర్థాళికతో ఉన్నారన్నారని అన్నారు. ఇకనైనా ప్రభుత్వం వెంటనే స్పందించి అంగన్‌వాడీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించాలని లేని పక్షంలో వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ప్రభుత్వాన్ని గద్దె దింపుతామని అన్నారు. ఈ కార్యక్రమంలో సీఐటీయూ నాయకురాళ్లు ధనలక్ష్మి, కె. అనసూయ, జి. నాగమణి, బి. సునీత, టి. సుమలత, బి. శోభ, జి. రజిత తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర స్థాయి కబడ్డీ పోటీలకు ఎంపికైన విద్యార్థులు

జగ్గంగూడలోని జీనియస్ గ్రామర

కార్యకర్తలకు పార్టీ అండగా నిలుస్తుంది

-జెండాను ఆవిష్కంరించిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్



జూలపల్లిలో జెండా ఎగురవేస్తున్న ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి సెప్టెంబర్15,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు పార్టీ అండగా ఉంటుందని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు. సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని జూలపల్లి గ్రామంలో పార్టీ కార్యకర్తలతో కలిసి బిఆర్ఎస్ పార్టీ జెండా ఎగురవేశారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడారు....బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు అన్ని రంగాలలో ఆదుకుంటుందన్నారు.కార్యకర్తల కృషి వల్లనే తెలంగాణ రాష్ట్రం నిర్మిచిందని ప్రత్యేక రాష్ట్రం సాధనలో వారు కృషి ఎనలేనిదని ఆయన అన్నారు.ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు ప్రజలందరితో పాటు కార్యకర్తలకు అన్ని లభించే విధంగా కెసిఆర్ పని చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మిల శ్రీశైలం గౌడ్,మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజుఫర్ రహేమాన్,జూలపల్లి సర్పంచ్ అలివేలమ్మ,నాయకులు విజయ్ కుమార్,అశోక్,గోవర్ధన్,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కుమ్మరి శంకర్,చంద్రశేఖర్ రెడ్డి,రమేష్,లలిత జ్యోతయ్య,ఉన్నారు.

రాంపూర్ గ్రామపంచాయతీ భవనానికి నిధులు మంజూరు చేయాలని వినతి

తలకొండపల్లి సెప్టెంబర్25,ప్రభాతవార్త : తలకొండపల్లి మండలంలోని వివిధ గ్రామాలలో బిటి రోడ్డు రెన్యువల్ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌కి తలకొండపల్లి మండలంలోని రాంపూర్ గ్రామపంచాయతీ బిల్డింగ్ మంజూరు చేయించి,నిధులు కేటాయించాలని రాంపూర్ గ్రామ నాయకులు కోరారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్,ఎఎంసి చైర్మన్ నాల్లపురం శ్రీనివాస్ ఉన్నారు.

వందేళ్ల భవిష్యత్తుకు తొమ్మిదేళ్లలో బాటలు

-కాంగ్రెస్ ఆరు గ్యారంటీ కార్డులను నమ్మొద్దు

-బిఆర్ఎస్ సీనియర్ నేతల స్పష్టీకరణ

చాకలిధని గుట్ట తండాలో మాట్లాడుతున్న బీఆర్ఎస్ నాయకులు

నందిగామ సెప్టెంబర్25,ప్రభాతవార్త : రాష్ట్ర ముఖ్యమంత్రి కెసిఆర్ ప్రవేశపెట్టిన అభివృద్ధి-సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలోనైనా ఉన్నాయా? కాంగ్రెస్ 6 గ్యారంటీ పథకాలు ఓ మాయ అని,కాంగ్రెస్ మోసపూరిత హామీలను నమ్మొద్దని చాకలిధని గుట్ట బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు పాత్లవత్ కిషన్ నాయక్,షాద్‌నగర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ డైరెక్టర్ విస్లావత్ గోపాల్ నాయక్‌లు పిలుపునిచ్చారు.నందిగామ మండలం చాకలిధని గుట్ట తండాలో నూతనంగా నిర్మిస్తున్న గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులను వారు పరిశీలించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ....మా తండాలో మా రాజ్యం కోసం వెనకబడిన మారుమూల గిరిజన తండాలను గ్రామపంచాయతీలుగా గుర్తించి అన్ని మౌలిక సదుపాయాలను కల్పించిన ఘనత సిఎం కెసిఆర్‌కే దక్కుంతుందన్నారు.అనుక్షణం నియోజకవర్గం అభివృద్ధి కాంక్షించే ఎమ్మెల్యే అంజయ్య యాదవ్ రాబోయే ఎన్నికలో ముచ్చటగా మూడోసారి హ్యాట్రిక్ సాధించి మంత్రి అవుతారని వారు ధీమా వ్యక్తం చేశారు.నియోజకవర్గం అభివృద్ధికి రూ.15 కోట్లు మంజూరు చేయడం గర్వకారణమన్నారు.ముఖ్యమంత్రి నాయకత్వంలో గత 9 ఏళ్లలో సబండ వర్గాల సంక్షేమమే ధ్యేయంగా పని చేస్తున్న ఎమ్మెల్యేకు టికెట్ కేటాయించినందుకు వారు ముఖ్యమంత్రికి కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ నాయకులు విస్లావత్ హార్యా నాయక్,మెగావత్ రవి నాయక్,తదితరులున్నారు.

కాముని చెరువు సిసి రోడ్డు ప్రారంభం

శంషాబాద్ సెప్టెంబర్25,ప్రభాతవార్త : హైదరాబాద్-బెంగళూరు జాతీయ రహదారిపై అన్నపూర్ హోటల్ నుండి కాముని చెరువు వరకు నూతనంగా నిర్మించిన సిసి రోడ్డును రాజేంద్రనగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ సోమవారం ప్రారంభించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మామహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్,స్థానిక కౌన్సిలర్ మేకల విజయలక్ష్మి,కృష్ణ యాదవ్‌తో కలిసి రోడ్డును ప్రారంభించారు.31 లక్షలతో నిర్మాణం అయిన కాముని చెరువు సిసి రోడ్డు పట్ల స్థానిక కౌన్సిలర్ విజయలక్ష్మి బిఆర్ఎస్ నాయకుడు తోకల మురళీ యాదవ్ హర్షం వ్యక్తం చేశారు.ఈ రోడ్డు నిర్మాణం కోసం ఎన్నో సంవత్సరాలుగా ఎదురు చూస్తున్నామని ఇంత కాలానికి పనులు పూర్తి చేసినందుకు ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ మున్సిపల్ ప్రజాప్రతినిధులు,అధికారులకు ఆయన కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,మున్సిపల్ కమిషనర్ భోగిశ్వర్లు, కౌన్సిలర్లు విజయలక్ష్మి,కృష్ణ యాదవ్,అజయ్,వై.కుమార్,భద్రు నాయక్,కో ఆప్షన్ మెంబర్ కవితా ప్రసాద్,బిఆర్ఎస్ నాయకులు తోకల ముళి యాదవ్,జి.వై ప్రభాకర్,కోనమోళ్ల శ్రీనివాస్,గడ్డం శ్రీనివాస్ గౌడ్,దీప మల్లేష్,పేదిరిపాటి ప్రవీణ్ గౌడ్,తాజ్ బాబా, శాని టేషన్ ఇన్స్‌పెక్టర్ లక్ష్మయ్య,తదితరులు పాల్గొన్నారు.

ఎల్ఐసి ప్రీమియం పాయింట్‌లో దొంగల బీభత్సం

శంకర్‌పల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: శంకరపల్లి పట్టణ కేంద్రంలోని ఎల్ఐసి ప్రీమియం పాయింట్‌లో ఆదివారం రాత్రి దొంగలు పడి రూ.30 వేల నగదును దోచుకున్నారు. ఈ కేసుకు సంబంధించిన వివరాలు ఇలా ఉన్నాయి. తహసీల్దార్ కార్యాలయం ఎదురుగా ఉన్న ఎల్ఐసి ప్రీమియం పాయింట్ (కామన్ సర్వీస్ సెంటర్) యజమాని అరుణ్‌కుమార్ గౌడ్ రోజు మాదిరిగానే సోమవారం ఉదయం కార్యాలయం తెరవడానికి రాగా షట్టర్, గోడలు పగుల గొట్టి కనిపించాయి. లోపలికి వెళ్లి చూడగా రూ.30 వేల నగదు ఎత్తుకు వెళ్లినట్లు గుర్తించారు. దీంతో పోలీసులకు ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

ఎల్ఐసి ప్రీమియం పాయింట్‌లో షట్టర్, గోడ పగుల గొట్టి చోరీ చేసిన దృశ్యం

మోడీ మహబూబ్‌నగర్ బహిరంగ సభకు తరలిరండి : ఆచారి

కార్యకర్తల సమావేశంలో మాట్లాడుతున్న బిజేపి నేత తల్లోజు ఆచారి

ఆమనగల్లు, సెప్టెంబర్25, ప్రభాతవార్త: వచ్చే ఎన్నికలలో భారతీయ జనతా పార్టీని గెలపించేందుకు పార్టీ శ్రేణులు అహర్నిశలు కృషి చేయాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నాయకులు, జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. కేంద్ర ప్రభుత్వం అందిస్తున్న సుస్థిర పాలన, సంక్షేమాభివృద్ధి పథకాలను ప్రజలకు వివరించి బీజేపీ సిద్దాంతాలపై అవగాహన కల్పించాలని ఆయన సూచించారు. అక్టోబర్ 1న మహబూబ్‌నగర్ పట్టణంలో నిర్వహించే ప్రధానమంత్రి నరేంద్ర మోడీ బహిరంగ సభ విజయవంతం చేసేందుకు జనసమీకరణపై ప్రత్యేక పార్టీ ముఖ్య నాయకులు, క్రీయాశీల కార్యకర్తలకు సమావేశం నిర్వహించారు. భవాని గార్డెన్స్‌లో జరిగిన సమావేశంలో వివిధ ప్రాంతాల నుండి ముఖ్య నాయకులు హాజరైనారు. ఈసంధర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రధానమంత్రి నరేంద్రమోడీ పాలన పట్ల గ్రామీణ స్థాయిలో ప్రజలకు అవగాహన కల్గిందన్నారు. మోడీ ప్రభంజనం దేశానికే కాకుండా విశ్వవ్యాప్తం అయిందన్నారు. దేశ సంరక్షణలో బీజేపీతోనే సాధ్యమని ప్రజలలో క్షేతస్థాయిలో నాటుకుపోయిందని, వచ్చే పార్లమెంట్ ఎన్నికలలో మళ్ళి బీజేపీ ఆధ్వర్యంలోని ఎన్డిఏ కూటమీ అఖండ విజయం సాధించి మూడోసారి అధికారంలోకి వస్తుందని ఆచారి ధీమా వ్యక్తం చేశారు. మోడీ బహిరంగసభ విజయవంతం చేసేందుకు ప్రతి గ్రామం నుండి అభిమానులు పెద్ద సంఖ్యలో మహబూబ్‌నగర్‌కు తరలివచ్చేలా పార్టీ శ్రేణులు కృషి చేయాలన్నారు. సమావేశానికీ బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

అంగన్‌వాడీల పట్ల ప్రభుత్వం మొండి వైఖరి

అంగన్‌వాడీ ఉద్యోగుల పట్ల ప్రభుత్వం అవలంభిస్తున్న మొండి వైఖరిని విడనాడి వెంటనే వారి డిమాండ్‌లను నెరవేర్చాలని బీజేపీ రాష్ట్ర సీనియర్ నేత, జాతీయ ఓబీసీ కమీషన్ మాజీ సభ్యుడు తల్లోజు ఆచారి అన్నారు. బూటకపు హామీలను గుప్పించి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ పార్టీ అన్ని వర్గాల ప్రజలను దగా చేస్తుందని ఆయన ఘాటుగా విమర్శించారు. ఆమనగల్లు పట్టణంలోని మండల పరిషత్ కార్యాలయం ఎదుట జాతీయ రహదారిపై నిర్వహిస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల సమ్మె 15వరోజు సోమవారం బీజేపీ రాష్ట్ర కార్యదర్శి, మాజీ జడ్పీటీసీ కండె హరిప్రసాద్‌తో కలిసి ఆచారి శిబిరాన్ని సందర్శించి బీజేపీ తరపున సంఘీభావం ప్రకటించారు. బీజేపీ అధికారంలోకి వచ్చిన వెంటనే అంగన్‌వాడీల సమస్యలను తొలగిపోతాయని హామీ ఇచ్చారు. ఇచ్చిన మాటను తప్పడంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దిట్టని, వచ్చే ఎన్నికలలో ప్రజలే తగిన గుణపాఠం చెప్పాలని పిలుపునిచ్చారు. పలు డిమాండ్‌లతో కూడిన పత్రాన్ని అంగన్‌వాడీ కార్యకర్తలు ఆచారికి అందజేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు పద్మ, అలివేలు, రాజ్యలక్ష్మి, కావేటి సంధ్య, లక్ష్మమ్మ, శాంతమ్మ, అలివేలు, రజిత, నాగశిరోపాణి, స్వరూప, సువర్ణ, అంజమ్మ తదితరులు ఉన్నారు.

దోచి దాచుకోవడమే బిఆర్ఎస్ పార్టీ లక్ష్యం

-కాంగ్రెస్ 6 గ్యారంటీ కార్డులకు జనం బ్రహ్మరథం : సర్పంచ్

నందిగామ సెప్టెంబర్25,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రానికి కాపలా కుక్కలా ఉంటాన్న కెసిఆర్ గద్దెనెక్కిన అనంతరం రాష్ట్రాన్ని తన కబందం హస్తాలో పెట్టుకొని కుటుంబ సభ్యుల కోసం దోచుకోవడం దాచుకోవడమే తప్ప ప్రజలకు ఒరగబెట్టింది.ఏమి లేదని తెలంగాణ ఉద్యమకారుడు,మేకగూడ సర్పంచ్ పాండు రంగారెడ్డి ఆరోపించారు.సోమవారం నందిగామ మండలం మేకగూడ నందిగామ ,చేగూరు గ్రామాలలో కాంగ్రెస్ 6 గ్యారంటీ కార్డులను తీసికెళ్లి ఇంటింటికి తిరిగి ప్రచారం నిర్వహించారు.టిపిసిసి ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ ఆదేశాల మేరకు అప్పరెడ్డిగూడ గ్రామంలో ఉప సర్పంచ్ సీతారాములు ఆధ్వర్యంలో గడపగడపకు సోనియాగాంధీ 6 పథకాలకు సంబంధించిన కర్ర పత్రాలను ప్రచారం చేశారు.ఈ సందర్భంగా కాంగ్రెస్ ఇంచార్జీ ,సర్పంచ్ మాట్లాడుతూ....విజయభేరి మహాసభలో సోనియా గాంధి ప్రకటించిన మహాలక్ష్మి,రైతు బరోసా,యువ వికాసం,ఇందిరమ్మ ఇళ్లు,గృహజ్యోతి, చేయూత వంటి ఆరు గ్యారంటీ పథకాలకు ఊరూర గడప గడపలో జనం బ్రహ్మరథం పడుతున్నారని షాద్‌నగర్ నియోజకవర్గం నుండి పోటీ చేస్తున్న కాంగ్రెస్ అభ్యర్థి వీర్లపల్లి శంకర్ గెలుపును ఏ శక్తి ఆపదని పేర్కొన్నారు.రానున్న ఎన్నిక

మేకగూడలో సోనియాగాంధీ 6 గ్యారెంటీ పథకాలను ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ వర్కింగ్ ప్రెసిడెంట్ సూక్య నాయక్,తదితరులు

లో కాంగ్రెస్ పార్టీకి పట్టం కట్టి తెలంగాణ ఇచ్చిన తల్లీ సోనియమ్మ రుణం తీర్చుకోవాలని పిలుపునిచ్చారు.ఈ ప్రచారంలో కాంగ్రెస్ నాయకులు నందిగామ ఎంపిటిసి చంద్రాపాల్ రెడ్డి,జంగయ్య గౌడ్,పిట్టెల రాములు,రామకృష్ణ రెడ్డి, బోమ్మగళ్ల నర్సింహ్మ,ఎస్.సుమన్,ఎపూరి ఆనందరం,ఉమ్మెంతాల అంతయ్య, తడకల జంగయ్య,చేగూరు రాజశేఖర్,మంకాల శ్రీశైలం,మీసాల శీను,ఆవుల శివ, పబ్బె సుధాకర్,కారటీ నర్సింహ్మ,అరవింద్ బాల్ రాజ్,సురేష్,శ్రీను,దోర రమేష్, ఎన్.కుమార్,పబ్బె కృష్ణ,మల్లపురం రమేష్,బైండ్ల అర్జున్ పాల్గొన్నారు.

ఆశా వర్కర్ల సమస్యలు పరిష్కరించాలి

ఆమనగల్లులో సమ్మె చేస్తున్న ఆశ వర్కర్లు

ఆమనగల్లు, సెప్టెంబర్25, ప్రభాతవార్త: ఆమనగల్లు మండల కేంద్రంలో సోమవారం ఆశ వర్కర్లు సమ్మెబాట పట్టారు. రాష్ట్రశాఖ పిలుపుమేరకు వారు నిరవధిక సమ్మెకు చేపట్టారు. మండల పరిషత్ కార్యాలయం ఎదుట ప్రత్యేక శిబిరాన్ని ఏర్పాటు చేసుకుని సమ్మెలో కూర్చున్నారు. సమ్మెకు సిఐటీయు మద్దతు ప్రకటించగా జిల్లా నాయకులు గుమ్మడి కురుమయ్య శిబిరానికి విచ్చేసి సంఘీభావం తెలిపారు. ఈమేరకు ఆశవర్కర్లు మాట్లాడుతూ తమ న్యాయమైన డిమాండ్‌లను వెంటనే నెరవేర్చాలని కోరుతూ నినాదాలు చేశారు. కనీస వేతనం రూ. 18వేలు ప్రకటించాలని, పిఎఫ్, ఈఎస్ఐ, ఉద్యోగ భద్రత, ఆరోగ్య భద్రత కార్డులు, 5లక్షల భీమా, పెండింగ్ బిల్లులు మంజూరు, పీఆర్సి వంటి సౌకర్యాలు కల్పించాలని వారు డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సల్మా, బిబి, అలివేలు, నిర్మల, అనిత, మంజుల, విజయ, స్వరూప, సక్కుబాయి. గౌరీ, సంతోష, వరలక్ష్మి, లలిత తదితరులు ఉన్నారు.

కడ్తాల్ మండలంలో...

కడ్తాల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్న ఆశా వర్కర్లకు మద్దతు తెలిపి రాజ్యాంగ నిర్మాత డా. బిఆర్ అంబేద్కర్ విగ్రహానికి, మహాత్మ జ్యోతిపూలె, సావిత్రిభాపూలె, స్వామి వివేకాంద విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పించి ఆశ వర్కర్ల 16 డిమాండ్లను, వారి హక్కులను ప్రభుత్వం గుర్తించి నెరవేర్చాలని తెలంగాణ యువజన సంఘాల ఐక్యవేదిక అధ్యక్షులు ఎర్రోళ్ల రాఘవేందర్ డిమాండ్ చేశారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా నాయకులు కురుమయ్య, వివేకానంద యూత్ అసోసియేషన్ అధ్యక్షులు సిలివేరు మాధవులు, కడ్తాల్ మండల కురుమ యువ చైతన్య సంఘం అధ్యక్షుడు నార్లకంటి లక్ష్మినారాయణ, యువజన సంఘం సభ్యులు క్యామ మహేష్, కేశవని బాలకృష్ణ, పోతగళ్ల మురళీ, ఓర్సు మహేష్, ఆశ వర్కర్లు జ్యోతి, శారద, తిరుపతమ్మ, లావణ్య, సరిత, సరోజిని, పద్మ, అనిత, రజిత యువకులు, పెద్దలు, అభిమానులు, నాయకులు పాల్గొన్నారు.

కందుకూరు మండలంలో..

కందుకూరు, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: కందుకూరు మండలంలో అశా వర్కర్‌లు, మద్యాహ్న బోజన కార్మికులు సమ్మె బాట పట్టారు. సిఐటియు ఆధ్వర్యంలో మద్యాహ్న బోజన కార్మికులు ఈ నెల 28 నుండి సమ్మెకుపోతున్నట్లు మండల విద్యాధికారికి నోటీసు ఇవ్వగా ఆశావర్కర్‌లు సమ్మెలోకి వెల్లారు. ఈసందర్భంగా సిఐటియు నాయకులు బుట్టి బాల్‌రాజ్ మాట్లాడుతు అశా వర్కర్లు, మద్యాహ్న బోజన కార్మికుల న్యాయమైన డిమాండ్లను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వం దిగి వచ్చే వరకు పోరాటం ఆగదని హెచ్చరించారు.

నామట్టి నాదేశం

కడ్తాల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : భారతదేశ స్వాతంత్ర్య దినోత్సవాలలో భాగంగా ఆజాది కా అమృత్ మహోత్సవ్ ముగింపు వేడుకల సందర్భంగా దేశ వ్యాప్తంగా నిర్వహిస్తున్న మేరీ మట్టి మేరీ దేశ్ కార్యక్రమాన్ని కడ్తాల్ గ్రామ పంచాయతీ పరిదిలో స్థానిక సర్పంచ్ గూడూరు లక్ష్మినర్సింహారెడ్డి, (ఎల్ఎన్ రెడ్డి) ఘనంగా నిర్వహించారు. గ్రామాలలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తికి నాదేశం నా మట్టి అనే భావన కలగాలని, దేశంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తి దేశ చరిత్రను సాధించిన ఘనతను తెలుసుకోవాలని, దేశంకోసం జీవితాలను పణంగా పెట్టి అమరులైన వీరులను ప్రతిగ్రామం స్మరించుకోవాలని ఈ కార్యక్రమాన్ని కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖ దేశవ్యాప్తంగా నిర్వహిస్తున్నట్లు తెలిపారు. సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు దేశవ్యాప్తంగా స్థానిక సంస్థల నుండి మట్టిని పంపడం, తద్వారా కేంద్ర ప్రభుత్వం ఈ మట్టితో అమృత వాటిక (మొక్కలు పెంచే వేదికను) ఏర్పాటు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ

నామట్టి నాదేశం కార్యక్రమంలో పాల్గొన్న సర్పంచ్ గూడూరు లక్ష్మినరసింహారెడ్డి

ఆదేశాల మేరకు గ్రామ పంచాయతీ పరిధిలో 4,5 నివాస గృహాల నుండి చారిత్రాత్మక ప్రదేశాల నుండి మట్టిని సేకరించి కేంద్ర సాంస్కృతిక మంత్రిత్వ శాఖకు పంపించనున్నట్లు తెలిపారు. గ్రామాలలో ప్లాస్టిక్ వ్యర్థాలు తొలగించుటకు ప్రత్యేక ప్రణాళికలు రూపొందిస్తూ ఆరోగ్య గ్రామంలో తీర్చిదిద్దుటకు తమవంతు కృషి చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో ప్రభాకర్ పిడి డిఆర్‌డిఓ, రంగారెడ్డి, ఎపిడి సక్రియా, ఎపిఎం రాజేశ్వరి, వార్డు సభ్యులు మల్లయ్య, మహేష్, విఓలు లావణ్య, శైలజ, వనిత, నాయకులు జహంగీర్‌అలీ, సత్యం, రాంచందర్‌నాయక్, మహేష్, శ్రీను, పంచాయతీ కార్యదర్శి రాఘవేందర్, సిబ్బంది పాల్గొన్నారు.

రాష్ట్ర అభివృద్ధి కోసం కట్టుబడి ఉంది

దీన దయాల్ ఉపాధ్యాయ చిత్రపటానికి నివాళులర్పిస్తున్న శ్రీవర్ధన్‌రెడ్డి

జిల్లెడు చౌదరిగూడ, సెప్టెంబర్ 25,(ప్రభాతవార్త): తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి కోసం కేంద్ర ప్రభుత్వం కట్టుబడి ఉందని బీజెపి షాద్‌నగర్ నియోజకవర్గ ఇంచార్జీ శ్రీవర్ధన్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో ముఖ్య కార్యకర్తల సమావేశాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న శ్రీవర్ధన్‌రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో అనేక అభివృద్ధి పనుల కోసం కేంద్రం నిధులు కేటాయిస్తుందని అన్నారు. కేంద్ర నిధులను రాష్ట్ర నిధులుగా గొప్పలు చెబుకుంటు బీఆర్ఎస్ ప్రభుత్వం ముందుకు సాగుతుందని అన్నారు. ప్రజలకు ఎన్నికల్లో ఇచ్చిన హామీలు ఎక్కడ నెరవేర్చలేదని ఆయన పెర్కొన్నారు. అనంతరం దీన దయాల్ ఉపాధ్యయ జయంతి కార్యక్రమాలను నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బీజెపి మండల అధ్యక్షుడు బోయ కుర్మయ్య, భీమయ్య, లింగం, జంగయ్య, సురేష్, యాదయ్య, నరేష్, శ్రీనివాస్, నరేందర్, సాయిరామ్, గణేష్ పాల్గొన్నారు.

జిల్లాలోని ఆశావర్కర్‌ల వేతనాలను పెంచాలి

-సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవెందర్

చేవెళ్ళ, సెప్టెంబరు 25, ప్రభాతవార్త

జిల్లాలో పనిచేస్తున్న అశావర్కర్‌ల వేతనాలను పెంచాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవెందర్ డిమాండ్ చేశారు. సోమవారం చేవెళ్ల మండల కేంద్రంలో అశా కార్యకర్తలు సమ్మె చేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవెందర్ మాట్లాడుతూ పెరుగుతున్న ధరలకు అనుగుణంగా ఆశాలకు ఇస్తున్నటువంటి పారితోషకాలకు 18 వేయిలకు పెంచి ఫిక్స్ వేతనం నిర్ణయించాలన్నారు. అశా వర్కర్‌లకు ఈఎస్ఐ ఫీఎఫ్ సౌకర్యం కల్పించాలన్నారు. ఉద్యోగ భద్రత కల్పించాలని, ప్రమాద బీమా ఐదు లక్షలు ఇవ్వాలన్నారు. ఆశాలకు రిటైర్డ్‌మెంట్ బెనిఫిట్స్ కూడ ఐదు లక్షలు ఇచ్చి సంక్షేమ పథకాలన్నీ అమలు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆశా కార్యకర్తల చేవెళ్ల మండల అద్యక్షురాలు అన్నపూర్ణ, కార్యదర్శి విజయలక్ష్మీ, షాబాద్ మండల అద్యక్షురాలు క్రిష్ణావేణి, కార్యదర్శి మాధవి, చందన్‌వెల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నాయకురాలు లలిత, మండల సలహాదారురాలు ధనలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

చేవెళ్లలో ర్యాలీలో పాల్గొని మాట్లాడుతున్న సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దేవెందర్

పండగలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలి : ఎస్సై హరిశంకర్‌గౌడ్

సమావేశంలో మాట్లాడుతున్న ఎస్సై హరిశంకర్‌గౌడ్

కడ్తాల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : ఉన్ నబీ పండుగ వేడుకలను ప్రశాంత వాతావరణంలో జరుపుకోవాలని ఎస్సై హరిశంకర్‌గౌడ్ అన్నారు. కడ్తాల్ పోలీస్ స్టేషన్‌లో సోమవారం కడ్తాల్ మండల ముస్లిం మతపెద్దలతో శాంతి కమిటి సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉన్‌నబి పండగ వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని, ప్రజలకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఎస్సై హరిశంకర్‌గౌడ్ ముస్లిం మతపెద్దలకు తెలిపారు. కార్యక్రమంలో ఎఎస్సై నిరంజన్, జాంగీర్ అలీ, జహిరొద్దిన్, ఆసిఫ్ అలీ, జానిబాయ్, ఇర్షద్, బాబా, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

మా చెరువును గూడెపు ఓడుకగానే ఉంచాలి

శంకర్‌పల్లి మండలం బుల్కపూర్ గ్రామంలోని గూడెపు చెరువు

శంకర్‌పల్లి, సెప్టెంబర్ 25 ప్రభాతవార్త: శంకర్‌పల్లి మండలం బుల్కపూర్ గ్రామంలోని తమ చెరువును గూడెపు ఓడుకగానే ఉంచాలని ఆ గ్రామ రైతులు శంకర్‌పల్లి తహసీల్దార్‌ను కోరారు. ఈ మేరకు రైతులు సోమవారం తహసీల్దార్‌కు వినతిపత్రం సమర్పించారు. ఈ ఏడాది మార్చి 31న ముదిరాజ్ సంఘం వారు గూడెం చెరువు కోసం అర్జీ పెట్టుకోగా ఇరిగేషన్ శాఖ అధికారులు వచ్చి చూసి గూడెపు ఓడుగను గూడెపు చెరువు అని (ఎఫ్‌టిఎల్)గా ధృవీకరించారని తెలిపారు. అయితే ఇలా ధృవీకరించడం వల్ల చుట్టుపక్కల రైతులకు ఎఫ్‌టిఎల్‌లో పడి ఇబ్బంది అవుతుందని తెలిపారు. చుట్టుపక్కల రైతులు నష్టపోతారని అన్నారు. దీంతో ఆ చెరువును గూడెపు ఓడుకగానే ఉంచాలని వారు తహసీల్దార్‌ను కోరారు.

గణపతి మండపం వద్ద ముగ్గుల పోటీలు

ముగ్గుల పోటీలను ప్రారంభిస్తున్న కౌన్సిలర్

కొత్తూర్, సెప్టెంబర్ 25, ప్రభాతవార్త : ఆదర్శ యూత్ గణపతి మండపం వద్ద ముగ్గుల పోటీలను కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్‌ముదిరాజ్ ప్రారంభించారు. కొత్తూర్ పురపాలికలోని భవాని నగర్ కాలనీ 6వ వార్డులో ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద ఆదివారం ముగ్గుల పోటీలు నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా 6వ వార్డు కౌన్సిలర్ వీరమోని హేమదేవేందర్ ముదిరాజ్ పాల్గొని ముగ్గుల పోటీలను ప్రారంభించారు. అనంతరం హేమదేవేందర్ మాట్లాడుతూ.... భవానినగర్ కాలనీ ఆదర్శ యూత్ ఆధ్వర్యంలో గణపతి మండపం వద్ద ప్రతి సంవత్సరం ముగ్గుల పోటీలు నిర్వహిస్తుంటారు. అందులో భాగంగా ఈసంవత్సరం కూడా గణపతి మండపం వద్ద ముగ్గుల పోటీలను నిర్వహించడం జరిగిందన్నారు. ఆదర్శ యూత్ సభ్యులు గణనాథునికి 9రోజులు నిష్టగా పూజలు నిర్వహిస్తుంటారు. ప్రతిరోజు తెలుగు సంస్కృతిక నృత్యాలు, పాటలు, చిన్నారులతో నృత్యాలు, ఇలాంటి అనేక కార్యక్రమాలు జరిపించడం గొప్ప విశేషమన్నారు. ఈముగ్గుల పోటీల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి గణేష్ నిమజ్జనం రోజు బహుమతులు అందజేయడం జరుగుతుందన్నారు. ఈకార్యక్రమంలో బ్యాంకు సురేష్, ఎండీ జమీల్, వేణుగోపాల్, మల్లేష్, వీరమోని నరసింహముదిరాజ్, దర్శన్, మంగలి శ్రీను, శివగౌడ్, ఇమ్రాన్, అవినాష్, శివసాయి, రఘు, హర్ష, ఎం.హర్ష, కార్తీక్, బాలరాజ్,యూత్ సభ్యులు, కాలనీవాసులు తదితరులు ఉన్నారు.

భక్తిభావం, ఆధ్యాత్మిక చింతన ప్రతి ఒ

అభివృద్ధి పనులు మూడు రోజుల్లో పూర్తి చేయాలి

-జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

సమీక్ష సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్‌శర్మ

వికారాబాద్,సెప్టెంబర్ 25, ప్రభాతవార్త: వివిధ శాఖల ద్వారా చేపట్టిన అభివృద్ధి సంక్షేమ నిర్మాణపు పనులను మూడు రోజులలో పూర్తి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టర్ కార్యాలయంలోని కాన్ఫరెన్స్ హాల్లో సంబంధిత అధికారులతో నిర్మాణపు పనుల పురోగతిపై సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, వికారాబాద్ నియోజకవర్గంలో వివిధ శాఖల ద్వారా ఇప్పటి వరకు చేపట్టిన అభివృద్ధి నిర్మాణ పనులను యుద్ధ ప్రాతిపదికన చేపట్టి మూడు రోజులలో పూర్తి చేయాలని ఆదేశించారు. ఇట్టి పనులను త్వరలో శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేయనున్నట్లు ఆయన తెలియజేశారు. ఈ సమావేశంలో డీఆర్‌డీఓ కృష్ణన్, షెడ్యూల్ కులాల అభివృద్ధి అధికారి మల్లేశం, గిరిజన సంక్షేమ శాఖ అధికారి కోటాజి, మైనార్టీ సంక్షేమ శాఖ అధికారి సుధారాణి, జిల్లా మహిళా శిశు సంక్షేమ శాఖ అధికారి లలితకుమారి, ఆర్‌అండ్‌బీ ఈఈ లాల్ సింగ్, టీఎస్ ఈడబ్ల్యూఐడీసీ డిఈ రాజు తదితరులు పాల్గొన్నారు.

ఆదర్శ మూర్తికి ఆత్మీయ వీడ్కోలు

ఎంపిడివో చంద్రశేఖర్‌ను సన్మానించిన ప్రజాప్రతినిధులు

ధారూర్ సెప్టెంబర్25,ప్రభాతవార్త : ధారూర్ మండలంలోని రెండు సంత్సరాలుగా ఎంపిడివోగా విధులు నిర్వహించిన చంద్రశేఖర్,అదనపు ప్రాజెక్టు డైరెక్టర్ జిల్లా గ్రామీణ అభివృద్ధి సంస్థ జనగామ జిల్లాకు బదిలీపై వెళ్తున్న సందర్భంగా మండల ప్రజాపరిషత్ అధ్యక్షుడు ఎంపిపి విజయలక్ష్మి ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని శుభం కన్వెన్షన్ హాల్లో సోమవారం ఆత్మీయ వీడుకోలు సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రజాప్రతినిధులు ,అధికారులు మాట్లాడుతూ...ఆయన చేసిన మంచి పనులను కొనియాడారు.ఉద్యోగ బాధ్యతలు నిర్వహిస్తూ అందరికి స్ఫూర్తిగా నిలిచాలని ఎంపిపి విజయలక్ష్మీ అన్నారు.అనంతరం ఎంపివోగా పని చేస్తున్న షఫీ ఉల్లా ఖాన్ తాత్కాలిక ఎంపిడివో బాధ్యతలు అప్పగించినట్లు తెలిపారు.ఎంపిఓ మాట్లాడుతూ...అందరం కలిసి మండల అభివృద్ధికి కృషి చేద్దామని అన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి సుజాత వేణుగోపాల్ రెడ్డి,మండల బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షుడు రాజు నాయక్,మాజీ పిఎసిఎస్ చైర్మన్ హనుమంత్ రెడ్డి, రైతు బంధు అధ్యక్షుడు వెంకటయ్య,మార్కెట్ కమిటీ చైర్మన్ సంతోష్ కుమార్,సర్పంచ్ సంఘం అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి,ఎంపి టిసి సంఘం అధ్యక్షుడు బసప్ప,వైస్ ఎంపిపి విజయ్ ,సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి,పలు గ్రామాల సర్పంచ్‌లు ,ఎంపిటిసిలు,పంచాయతీ కార్యదర్శులు,టెక్నికల్ అసిస్టెంట్ పాల్గొన్నారు.

టిఎన్ఆర్ఎఫ్ జిల్లా స్థాయి క్రీడా పోటీలు ప్రారంభం

శంషాబాద్ సెప్టెంబర్25,ప్రభాతవార్త : క్రీడాకారులతో దాగి ఉన్న నైపుణాన్ని వెలికి తీయడం కోసం ఇలాంటి టోర్నమెంట్లు ఎంతో ఉపయోపడతాయని రాజేంద్ర నగర్ ఎమ్మెల్యే ప్రకాష్ గౌడ్ అన్నారు.మున్సిపల్ పరిధిలోని 14వ .వార్డు ఇంద్రారెడ్డి కాలనీలోని మైనార్టీ గురుకుల పాఠశాలలో ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి క్రీడా పోటీలను ప్రకాష్ గౌడ్ శంషాబాద్ మున్సిపల్ చైర్‌పర్సన్ కొలను సుష్మా మహేందర్ రెడ్డి,వైస్ చైర్మన్ బండి గోపాల్ యాదవ్‌లతో కలిసి సోమవారం ప్రారంభించారు.గ్రామీణ పట్టణ ప్రాంతాల యువతి యువకుల్లో దాగి ఉన్న క్రీడా నైపుణ్యాన్ని వెలికి తీయడం కోసం ప్రభుత్వం టొర్నమెంట్‌లను నిర్వహిస్తున్నదని ప్రకాష్ గౌడ్ అన్నారు.జిల్లా స్థాయిలో జరిగే ఈ క్రీడల్లో ఉత్సాహవంతులైన యువతీ యువకులు పాల్గొని క్రీడా నైపుణాన్ని ప్రదర్శించాలని సూచించారు.క్రీడలలో మంచి ప్రతిభ కనబరిచే వారికి మంచి భవిష్యత్తు ఉంటుందని అన్నారు.ఈ సందర్భంగా ఆయన వాలీ బాలు,బ్యాట్మెంటన్ ఆడి క్రీడాకారులను ఉత్సాహపరిచారు. వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ దూడల వెంకటేష్ గౌడ్,కో ఆప్షన్ సభ్యులు చేవెళ్ల కవితా ప్రసాద్,బిఆర్ఎస్ నాయకులు కోనమోళ్ల శ్రీనివాస్ ,పారేపల్లి శ్రీనివాస్ గౌడ్,దీపా మల్లేష్,బండి వెంకటేష్ యాదవ్,గురుకుల పాఠశాల ప్రిన్సిపల్ రాంరెడ్డి, ఉపాధ్యాయులు,తదితరులు పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ ప్రచారం

కడ్తాల్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త : అన్ని వర్గాల ప్రజలు కాంగ్రెస్ వైపే చూస్తున్నారని వచ్చే ఎన్నికల్లో దేశంలో, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వాలు రాబోతున్నాయని, ఏఐసిసి కార్యదర్శి, కల్వకుర్తి ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి అన్నారు. ప్రజలను అకున్న చేర్చుకుని ముందుకు పోవడానికి నాయకులు కలిసికట్టుగా పని చేయాలని పిలుపునిచ్చారు. కడ్తాల్ మండలం న్యామతాపూర్ గ్రామంలో గడప గడపకు కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో మండల నాయకులతో కలిసి కాంగ్రెస్ పార్టీ జెండా ఎగురవేసి ఆరు గ్యారంటీ పథకాల గురించి వివరించారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బిచ్చానాయక్,డిసిసి అధికార ప్రతినిధి గూడూరు శ్రీనివాస్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు యాట నరసింహ, డిసిసి కార్యదర్శి బిక్యానాయక్, కో ఆప్షన్ సభ్యులు జాంగీర్‌బాబా, నాయకులు జోహార్‌లాల్, హీరాసింగ్, యాదయ్యగౌడ్, రామ కృష్ణ, హజుగర్ అలీ,నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

గడప గడపకు కాంగ్రెస్ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే వంశీచంద్‌రెడ్డి

గ్యారంటీ కరపత్రాలతో కదం తొక్కిన కాంగ్రెస్

- నియోజకవర్గ వ్యాప్తంగా ఒకే రోజు విస్తృత ప్రచారం

- చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో వీర్లపల్లి ప్రత్యేక పూజలు

షాద్‌నగర్, సెప్టెంబర్ 25, (ప్రభాతవార్త) : కాంగ్రెస్ పార్టీ అధినేత్రి సోనియామ్మ ప్రవేశపెట్టిన 6 గ్యారంటీ పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లాడానికి షాద్‌నగర్ నియోజకవర్గ ఇంఛార్జీ వీర్లపల్లి శంకర్ సైన్యం సోమవారం గ్యారంటి కరపత్రాలతో కదం తొక్కింది. వందలాది వాహనాలతో వేలాది మంది కార్యకర్తలు, నాయకులతో కలిసి ఒకే రోజు నియోజకవర్గ వ్యాప్తంగా విస్తృత ప్రచారం నిర్వహించి గ్యారంటి పథకాలను ప్రజల్లోకి తీసుకెళ్లారు. అంతకుముందు టీపీసీసీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వీర్లపల్లి శంకర్ పట్టణ సమీపంలో స్థానిక చౌడమ్మగుట్ట ఆంజనేయ స్వామి ఆలయంలో ఓంకారేశ్వరుడైన శివునికి ప్రత్యేక పూజలు నిర్వహించి అభయాంజనేయ స్వామి సన్నిదిలో గ్యారంటీ కరపత్రాలు ఉంచి పూజలు చేసి వేద పండితుల ఆశీర్వాదాలు తీసుకొని తన సైన్యంతో గ్రామ గ్రామాన ప్రచారం నిర్వహించాడానికి బయలుదేరారు. అదే సమయంలో షాద్‌నగర్ పట్టణ ముఖ్యకూడలీలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం షాద్‌నగర్ నియోజకవర్గంలోని 6 మండలాల్లో విస్తృతంగా పర్యాటించి తన అనుచరులతో ప్రజల వద్దకు వెళ్లి కాంగ్రెస్ పార్టీ చేపట్టబోయే పథకాలను ప్రజలకు క్షుణ్ణంగా వివరించారు. ఈ సందర్భంగా ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి కేసీఆర్ దగాకోరు పాలన కొనసాగిస్తున్నారని, అన్ని వర్గాలను అష్టాకష్టలు

ఇంటింటి ప్రచారాన్ని ప్రారంభించిన వీర్లపల్లి, తదితర నాయకులు

పెడుతున్నాడని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. కాంగ్రెస్ పార్టీకి ఒక్క అవకాశం ఇస్తే సబ్బండ వర్గాల అభివృద్ధి చేసి చూపిస్తుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యుడు బాబర్‌ఖాన్, మాజీ మార్కెట్ కమిటీ ఛైర్మన్ యాదయ్యయాదవ్, బ్లాక్‌కాంగ్రెస్ అధ్యక్షుడు బాల్‌రాజ్‌గౌడ్, కార్మిక నాయకుడు రఘు, ఫరూఖ్‌నగర్ మండల పార్టీ అధ్యక్షుడు శ్రీకాంత్‌రెడ్డి, పట్టణ అధ్యక్షుడు చెన్నయ్య, హాజిపల్లి ఉప సర్పంచి సుదర్శన్, ఆరు మండలాల కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు, ఎన్ఎస్‌యూఐ రాష్ట్ర నాయకుడు అందెమోహాన్, ఖాదీర్, ముబారక్, లింగారెడ్డిగూడ ఆశోక్, కాంగ్రెస్ పార్టీ అనుబంధ సంఘాల నాయకులు, కార్యకర్తలు, మహిళా కాంగ్రెస్ నాయకురాళ్లు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

అభివృద్ధి చేసింది కెసిఆర్ ...ప్రజలు గుర్తించాలి

అంతారంలో పల్లె దవాఖన శంకుస్థాపనలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

తలకొండపల్లి సెప్టెంబర్25,ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రంలో అభివృద్ధి చేసింది ముఖ్యమంత్రి కెసిఆర్ అని కల్వకుర్తి ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ అన్నారు.సోమవారం తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్,అంతారం,జులపల్లి,చంద్రధన ,బదునాపూర్,ఫుల్‌సింగ్ తండా,లింగరావుపల్లి,పడకల్ గ్రామాల్లో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ ,ఎంపిపి తిరుమణి నిర్మిల శ్రీశైలం గౌడ్‌తో కలిసి పర్యటించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే గ్రామంలో 80 యూనిట్ల గోర్రెలు మంజూరు కావడంతో లబ్ధిదారులకు అందజేశారు.అనంతరం అంతారం గ్రామంలో పల్లే దవఖానకు శంకుస్థాపన చేశారు,జాలపల్లి గ్రామంలో బిటి రోడ్డు రిన్యువల్‌కు 4.70 కోట్లు మంజూరు కావడంతో కొబ్బరి కాయలు కొట్టి ప్రారంభించారు.జాలపల్లి గ్రామంలో పరిధిలోని చుక్కాగుట్ట తండాకు 96లక్షల రూపాయలతో మంజూరు అయిన బిటి రోడ్డు పనులకు కొబ్బరికాయ కోటారు.

-తలకొండపల్లి పర్యటనలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్

బదునాపూర్ గ్రామంలో నూతనంగా నిర్మించే రోడ్డు పనులు,లింగరావుపల్లి గ్రామం నుంచి పడకల్ గెటుకు వరకు నిర్మించే బిటి రోడ్డు పనులు పడకల్‌లో శ్మశానవాటికి ,రైతు వేదికలు ప్రారంభోత్సవాలు చేసి కార్యక్రమంలో పాల్గొని ఈ సందర్భంగా ఆయా గ్రామంలో జరిగిన సమావేశాలో ఎమ్మెల్యే జైపాల్ యాదవ్ మాట్లాడారు...సిఎం కెసిఆర్ చొరవతో రైతులకు సాగునీరు,తాగునీరు సమస్యలు తీరాయిని దేశంలో ఎక్కడ లేని విధంగా సంక్షేమ అభివృద్ధి పథకాలు అమలు జరుగుతున్నాయని ,సిఎం కెసిఆర్ పాలనను ప్రజలు హర్షిస్తూన్నట్లు తెలిపారు. మండలంలో పెద్ద మొత్తన బిఆర్ఎస్ కార్యకర్తలు ర్యాలీ నిర్వహించి పర్యటించారు.తలకొండపల్లి మండలానికి అదనంగా 100ఇండ్లు గృహలక్ష్మి క్రింద మంజూరు చేశారని,అవన్ని మండలంలోని ప్రజలందరు సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో జడ్పిటిసి ఉప్పల వెంకటేష్,ఎంపిపి తిరుమణి నిర్మల శ్రీశైలం గౌడ్, జిల్లా కో ఆప్షన్ సభ్యులు ముజుఫర్ రహేమాన్,మాజీ ఎంపిపి సిఎల్ శ్రీనివాస్ యాదవ్ ,మార్కెట్ కమిటీ చైర్మన్ శ్రీనివాస్ రెడ్డి,మాజీ రైతు కమిటీ అధ్యక్షుడు దశరథ్ నాయక్,రైతు కమిటీ అధ్యక్షుడు నర్సిహ్మా,సర్పంచ్‌లు ,లలిత జ్యోతయ్య చంద్రయ్య, రమేష్ రాజు,అలివేలమ్మ ,ఎల్లమ్మ తిరుపతయ్య,సింగిల్ విండో చైర్మన్ కేశవరెడ్డి,పాక్స్ చైర్మన్ కూన రవి,శ్రీశైలం సత్యనారాయణ, వెంకటయ్య,రమేష్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ చంద్రశేఖర్ రెడ్డి,బిఆర్ఎస్ మండల అధ్యక్షుడు కొమ్ముర శంకర్,విజయ్ కుమార్ రెడ్డి,నూకం శేఖర్,సజ్జు విరేష్, మధు,తదితరులు ఉన్నారు.

అంగన్‌వాడీ టీచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలి

తాండూరు నిరసన తెలుపుతున్న అంగన్‌వాడీ టీచర్లు,సిఐటియు నాయకులు

తాండూరు టౌన్ సెప్టెంబర్25,ప్రభాతవార్త : రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీల సమస్యలను తీర్చాలని సిఐటియు నాయకులు పేర్కొన్నారు.సోమవారం తాండూరు పట్టణంలో చేస్తున్న అంగన్‌వాడీ ఉద్యోగుల నిరవధిక సమ్మెకు సిఐటియు నాయకులు మద్దతు పలికారు.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు శ్రీనివాస్ మాట్లాడుతూ....ఐసిడిఎస్ ,సిడిపిఓ సూపర్‌వైజర్ అధికారులు అంగన్‌వాడీ టిచర్ అండ్ హెల్పర్స్‌పై బెదిరింపులు వేధింపులు అరికట్టాలని సిడిపిఓ సూపర్‌వైజర్లను వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు.రాష్ట్ర ప్రభుత్వం అంగన్‌వాడీ టిచర్ల సమస్యలను వెంటనే పరిష్కరించాలని సూచించారు.అనంతరం ఎమ్మార్పిఎస్ మండల అధ్యక్షుడు నర్సింలు కూడా సమ్మెకు మద్దతు పలికారు.ఈ కార్యక్రమంలో తాండూరు ప్రాజెక్టు అధ్యక్షుడు బేబి కార్యదర్శి సుధారాణి,ఉపాధ్యక్షుడు బాలమని,శశికళ శోభ రామంజమ్మ,రాధా మనిమాల లక్ష్మీ సరస్వతి రమాదేవి లలిత అంజమ్మ,సహకార్యదర్శులు తిరుమలమ్మ ,హరతి చంద్రకళ,మారుతమ్మ, సంధ్య రాణి,సవిత పద్మ,వసంత,వాణి అంజమ్మ,అంగన్‌వాడీ టీచర్స్ హెల్పర్స్ నర్సమ్మ సంధ్యా భారతీ,విజయలక్ష్మి శ్యామల శాంత, పాల్గొన్నారు.

ఐసీడీఎస్ కార్యాలయం ముందు వినూత్న తీరులో సమ్మెలో పాల్గొన్న అంగన్‌వాడీ టీచర్లు

కొడంగల్,సెప్టెంబర్ 25ప్రభాతవార్త : సమస్యల పరిష్కారం కోసం అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు చేపట్టిన సమ్మే 15వ రోజుకు చేరుకుంది.సోమవారం స్థానిక ఐసీడీఎస్ కార్యాలయం సమీపంలో అంగన్‌వాడీ టీచర్లు,హెల్పర్లు ఒంటికాలుపై నిలబడుతు వినూత్న తీరులో ప్రభుత్వానికి తమ నిరసన తెలిపారు.సమ్మెకు సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షులు బుస్స చంద్రయ్య మద్దతు తెలిపి మాట్లాడారు. అంగన్‌వాడీ టీచర్లకు కనీస వేతనంగా రూ.26వేలు అందించడంతో పాటు వారిని ప్రభుత్వ ఉద్యోగులుగా గర్తించాలని డిమాండ్ చేశారు.అలాగే అంగన్‌వాడీ టీచర్లకు రిటైర్మెంట్ బెనిఫిట్స్ రూ.10లక్షలు ఇవ్వాలని,హెల్పర్లకు రూ.5లక్షలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని కోరారు.అలాగే పింఛన్ సౌకర్యం కల్పిస్తు కనీస వేతనాలు అమలు చేయాలన్నారు.సమాన పనికి సమాన వేతనం ఇస్తు ప్రతి అంగన్‌వాడీ కేంద్రానికి ఉచితంగా రెండు సిలెండర్లు అందించాలన్నారు.ప్రధానంగా 8 సంత్సరాలుగా పెండింగ్‌లో ఉన్న టీఏ,డీఏలు,కూరగాయల బిల్లులు వెంటనే ఇవ్వాలని డిమాండ్ చేశారు.అలాగే బీఎల్ఓ డ్యూటీలు వెంటనే రద్దు చేయాలని ఆన్‌లైన్ సిస్టం రద్దు చేయాలని కోరారు.కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్లు,కొడంగల్ ప్రాజెక్టు అధ్యక్షురాలు రేహనాబేగం.ప్రాజెక్టు సెక్రటరీ కే.నవనీత,ఉపాధ్యక్షురాలు శివలీల, వెంకటమ్మ,రత్నాబాయి,జయమ్మ,వినోద,హెల్పర్లు జ్యోతి,అనందమ్మ పాల్గొన్నారు.

అభివృద్ధి పనులను ప్రారంభించిన ఎమ్మెల్యే

అభివృద్ధి పనులను ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

దౌల్తాబాద్, సెప్టెంబరు 25 ప్రభాతవార్త: కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి మండలంలోని వివిధ గ్రామాల్లో సోమవారం అభివృద్ధి పనుల ప్రారంభోత్సవం, శంకుస్థాపనలు నిర్వహించారు. మన ఊరు, మన బడి కార్యక్రమంలో భాగంగా మండల పరిధిలోని నందారం గ్రామంలో రూ.30 లక్షలతో ప్రాథమిక పాఠశాల ప్రారంభోత్సవం, కౌడీడ్ నుంచి నందారం బీటీ రోడ్డు నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ పాఠశాలలను బలోపేతం చేసేందుకు సీఎం కేసీఆర్ కృషి చేస్తున్నారని తెలిపారు. అదే విధంగా మాటూర్ గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం ప్రారంభోత్సవం, మండల కేంద్రంలోని పెద్ద చెరువులో మత్స్యకారులతో కలిసి చేప పిల్లలను ఎమ్మెల్యే వదిలారు. తిమ్మారెడ్డిపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో నిర్మించిన మహిళా సమాఖ్య భవనం, గోకఫస్లాబాద్‌లో రూ.16 లక్షలతో నిర్మించిన ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ప్రారంభోత్సవం, బోడమర్రిగడ్డ తండా బీటీ రోడ్డుకు రూ.53 లక్షలతో శంకుస్థాపన, పొల్కంపల్లి గ్రామంలో వాల్కితండా బీటీ రోడ్డుకు రూ.78 లక్షలతో శంకుస్థాపన, కిష్యానాయక్ తండా బీటీ రోడ్డుకు శంకుస్థాపన చేశారు. అదే విధంగా దేవరఫస్లాబాద్ గ్రామంలో రూ.10 లక్షతో బస్టాండ్ నిర్మాణానికి శంకుస్థాపన, రూ.5 లక్షతో అంగన్‌వాడీ భవనానికి శంకుస్థాపన చేశారు. కార్యక్రమంలో ఎంపీపీ పటేల్ విజయ్‌కుమార్, జడ్పీటీసీ కోట్లో మహిపాల్, వైస్ ఎంపీపీ మైపాల్‌రెడ్డి, మాజీ జడ్పీటీసీ మోహన్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు ప్రమోద్‌రావు, నాయకులు నరోత్తంరెడ్డి, వివిధ గ్రామాల సర్పంచ్‌లు, ఎంపీటీసీలు పాల్గొన్నారు.

బడుగు, బలహీన వర్గాల అభ్యన్నతికి కృషి చేసింది కాంగ్రెస్సే

-మండల పార్టీ అధ్యక్షుడు కొండపురం గోపాల్

పెద్దేముల్, సెప్టెంబరు 25, ప్రభాతవార్త: బడుగు, బలహీన వర్గాల అభ్యన్నతికి కృషిచేసింది కాంగ్రెస్‌పార్టెనని ఆపార్టీ మండల అధ్యక్షుడు కొండపురం గోపాల్ అన్నారు. సోమవారం పెద్దేముల్ మండలంలోని బండమీదిపల్లిలో కాంగ్రెస్ గ్రామ కమిటి నూతన అధ్యక్షుడిగా ఎన్.పండరి, ప్రధానకార్యదర్శి జి.పరమేష్, ఆత్కూర్‌లో అధ్యక్షుడిగా ఎర్ర బస్వరాజ్, ప్రధానకార్యదర్శిగా క్రిష్ణమూర్తిలను ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గోపాల్ మాట్లాడుతూ కాంగ్రెస్ హయంలోనే గ్రామాలు అభివృద్ధి చెందాయని, అందుకు కాంగ్రెస్‌కు పట్టం కట్టడానికి ప్రజలు సిద్దంగా ఉన్నారని జోస్యంచెప్పారు. హమీల అమలులో బిఆర్ఎస్ ఘోరంగా విఫలమైందని ఆరోపించారు. లేనిపోని హమీలు ఇచ్చి ప్రజలను మోసం చేయడానికి సిఎం కేసిఆర్ కుట్ర పన్నుతున్నాడని ఆరోపించారు. అభివృద్ధి, సంక్షేమం చేస్తున్నామంటు కేసిఆర్ గొప్పలు చెబుతున్నారే తప్పా, ఎక్కడ చూసిన అభివృద్ధి కానరావడంలేదని విమర్శించారు. రానున్నది ఇందిరమ్మ రాజ్యమని, అందుకు కార్యకర్తలు సన్నద్ధంగా ఉండాలని పిలుపునిచ్చారు.కార్యక్రమంలో మాజీ సర్పంచ్ అంజప్ప, సీనియర్ నా యకులు మల్లప్ప, జగన్, యం.రాంచెంద్రి,పరమటి బిచ్చప్ప, పాల్గొన్నారు.

నూతనంగా ఎన్నుకున్న అధ్యక్ష, కార్యదర్శులతో నాయకులు

కుల్కచర్ల మద్యగేరి వినాయకుడికి ప్రత్యేక పూజలు

కుల్కచర్ల సెప్టెంబర్25, ప్రభాతవార్త : కుల్కచర్ల మండల కేంద్రంలోని మద్యగేరి వినాయక మండపంలో వినాయక నవరాత్రి ఉత్సవాల్లో బాగంగా 8వ రోజు గ్రామానికి చెందిన నీరటి భాగ్యమ్మ అంజనేయులు దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమం చేశారు.ఈ సందర్భంగా నిర్వహక బృందం గణనాధుడి ఆశీస్సులతో సుఖశాంతులతో జీవించాలని అన్నదానం చేసిన భక్తులను దీవించారు.వినాయక మండపాలలో స్వచ్ఛందంగా అన్నదాన కార్యక్రమాలకు ముందుకువస్తున్న పలువురిని వారు అభినందించారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి ఆనందం,మండల బిజేపి పార్టి అధ్యక్షుడు గాదె మహిపాల్ ముదిరాజ్,ముదిరాజ్ సంఘం మండల అధ్యక్షుడు చెలిమిల్ల చంద్రలింగం,ముదిరాజ్ సంఘం మండల ప్రచారకమిటి కార్యదర్శి పగిడాల నర్సిములు,గౌడ సంఘం సొసైటి కాంట్రాక్టర్ ఏదుల సంతోష్‌గౌడ్,అంగడిబజార్ కాంట్రాక్టర్ పర్సపురం వెంకట్‌రాములు,లోకల్

అన్నదానం చేస్తున్న నీరటి భాగ్యమ్మ అంజనేయులు దంపతులు

శ్రీను,ఐలగారి కృష్ణయ్య,రవిందర్‌చారి,ఏదుల వెంకటయ్యగౌడ్,దొమ్మరి రాములు,నిర్వహక బృందం డి.ఆంజనేయులు,నీరటి సంజు,కోట్ల సాయి మరియు మద్యగేరి యువకులు,మహిళలు పాల్గొన్నారు.

ఉచిత చేపపిల్లల పంపిణీతో మత్స్యకారులకు ఉపాధి

-ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి

సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి.

బొంరాస్‌పేట్,సెప్టెంబర్25,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ పెద్దచెరువులో తెలంగాణ ప్రభుత్వం మత్స్యకారులకు 100శాతం సబ్సిడీతో చేపపిల్లల పంపిణీ కార్యక్రమంలో ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి పాల్గొన్నారు.చేపపిల్లల పంపిణీతో మత్స్యకారులకు ఉపాధి లభిస్తుందని ఈ కార్యక్రమాన్ని సిఎం కేసిఆర్ ప్రారంభించడం జరిగిందన్నారు.దేశంలో ఎక్కడ కూడా వందశాతం రాయితీతో చేపపిల్లలను పంపిణీ చేయడం లేదన్నారు. మత్స్యశాఖ అధ్వర్యంలో గ్రామాల్లో కమిటీలను ఏర్పాటు చేసి వారికి హక్కులను కల్పించాన్నారు.అనంతరం మండల కేంద్రంకు చెందిన బిజేపి,కాంగ్రేస్ పార్టీ నాయకులు ఎమ్మెల్యే సమక్షంలో బిఆర్ఎస్ పార్టీలో చేరారు.ఈ కార్యక్రమంలో మత్స్యశాఖ జిల్లా అధికారి చరిత,పార్టీ అధ్యక్షులుయాదగిరి,ఎంపిపి హేమీబాయి, యూత్ నాయకులు నరేష్‌గౌడ్,బిసి సెల్ నాయకులు రవిగౌడ్, మల్లేష్‌గౌడ్, మహేందర్,ఎంపిటీసిలు శ్రావణ్‌గౌడ్,తిరుపతయ్య,మాజీ వైస్ఎంపిపి నారాయణరెడ్డి,ఉపసర్పంచ్ అంజి,ముదిరాజ్ సంఘం నాయకులు నర్సిములు, మల్లయ్య,కృష్ణ,బిఆర్ఎస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

కబడ్డీ టోర్నమెంట్ ప్రారంభం

కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన నాయకులు

బొంరాస్‌పేట్,సెప్టెంబర్25,ప్రభాతవార్త : బొంరాస్‌పేట్ మండలం రేగడిమైలారం గ్రామం బాపన్‌చేరువుతాండలో కాంగ్రేస్ పార్టీ జెండా ఆవిష్కరణ అనంతరం కబడ్డీ టోర్నమెంట్‌ను ప్రారంభించిన కొడంగల్ తాలుక బ్లాక్ కాంగ్రేస్ అధ్యక్షులు జయకృష్ణ.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు నర్సిములుగౌడ్, రాజేష్‌రెడ్డి, దేశ్యా నాయక్, గుండప్ప, చంద్రప్ప,విశ్వనాథం,వెంకట్‌రెడ్డి,అంజిలప్ప,హన్మంతు నాయక్,పార్టీ నాయకులు,కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

ఆంగ్లంను అనర్గళంగా మాట్లాడుదాం

బొంరాస్‌పేట్,సెప్టెంబర్25,ప్రభాతవార్త : బోట్లోనితాండ ఆశ్రమపాఠశాలలో యూత్‌ఫర్‌సేవ ద్వార కిసాన్‌బంధు సౌజన్యంతో విద్యార్థులకు తెలంగాణ విద్యావంతుల వేదిక అధ్వర్యంలో ఆంగ్లంపై సాధించడానికి ఆంగ్ల నిఘంటువులను టీవివి నాయకులు రవీందర్‌గౌడ్ అందించడం జరిగింది.అనంతరం వారు మాట్లాడుతూ గ్లోబల్ లాంగ్వేజ్,లైబ్రరీ లాంగ్వేజ్ అధునాతనమైనటువంటి ప్రపంచంలో నైపుణ్య ప్రదర్శకై ఆంగ్లంలో స్పష్టంగా అనర్గళంగా నైపుణ్యంను పెంపొందించుకొవాడానికి పిల్లలు విద్యాను ఇష్టంతో చదివి ఉన్నత స్థాయిలోనే లక్ష్యలను నిర్ణయించుకోవాలన్నారు.ఈ కార్యక్రమంలో ఎచ్ఎం శ్రీహరిరెడ్డి,బాకారం చంద్రశేఖర్,గౌరారం గోపాల్,వెంకటయ్య,ఎచ్ఎం రాజు,సురేష్,శరణప్ప, అన్నపూర్ణ,తదితరులు పాల్గొన్నారు.

దుద్యాల్ మండల నూతన గౌడ సంఘం ఏర్పాటు

బొంరాస్‌పేట్,సెప్టెంబర్25,ప్రభాతవార్త : దుద్యాల్ మండలంలో నూతన గౌడ సంఘం కమిటీని ఏర్పాటు చేయడం జరిగిందని నరేష్‌గౌడ్ తెలిపారు.మండల అధ్యక్షులుగా నర్సిములుగౌడ్,ఉపాధ్యాక్షులుగ రాములుగౌడ్,సభ్యులుగా శేఖర్, శ్ర